మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 183 | 31 ఆదివారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




# తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

2 లో

**- జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం - కేశవరావు కమిటీ తొలి భేటీ**

### మోసపు హామీలతో
# గద్దెనెక్కి దగా

- కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు- బిజెపి ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు- కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు- మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే30 (నేషనలిస్ట్ వాయిస్)**

మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని.. తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు.

వివరాలు 2లో

# గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట
## - నిబంధనలపై అమెరికా యూటర్న్

**వాషింగ్టన్,మే30 (నేషనలిస్ట్ వాయిస్)**

శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది.

### కాంట్రాక్టర్ల ధర్నాకు
# బిఆర్ఎస్ మద్దతు

- వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్

**హైదరాబాద్,మే30 (నేషనలిస్ట్ వాయిస్)**

హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.



### సింగరేణిపై బాల్క
# సుమన్ వ్యాఖ్యలు

- కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటానన్న బాల్క

**హైదరాబాద్,మే30 (నేషనలిస్ట్ వాయిస్)**

బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.



# పట్టణ పేదలకు పెద్దన్నరేవంత్ రెడ్డి కానుక

- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

2 లో



# కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

- 3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం
- డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్దరామయ్య
- నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్

**బెంగళూరు,మే30 (నేషనలిస్ట్ వాయిస్)**

కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను



2 లో

- ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పకుంటా- లేఏకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పకుంటుందా- రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం- కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం- హరీషా÷- రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు - మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

# రైతులకు వాతావరణ సూచనలు

- తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం
- ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్,మే30 (నేషనలిస్ట్ వాయిస్)**



రాష్ట్రంలోని రైతులకు సమయాను కూల వాతావరణ సమాచారం, శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేం దుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమంను రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అధికారికంగా ప్రారంభించారు.


వివరాలు 2లో

# హైబ్రిడ్ విధానంలో మహానాడు విజయవంతం

- కృషి చేసిన నేతలను అభినందించిన చంద్రబాబు

**అమరావతి,మే30 (నేషనలిస్ట్ వాయిస్)**

తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.



# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

హైదరాబాద్,మే30 (నేషనలిస్ట్ వాయిస్)

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ధి కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ది కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన దిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

మొదటిపేజీ తరువాయి హైదరాబాద్,మే30 (నేషనలిస్ట్ వాయిస్)

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జివో .679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు, విద్యార్థులు, ఆర్.టి.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరఫున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు పెద్దన్నరేవంత్ రెడ్డి కానుక

మొదటిపేజీ తరువాయి హైదరాబాద్,మే30 (నేషనలిస్ట్ వాయిస్)

పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు , డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ - గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించుకునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వాతావరణ సూచనలు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా (డీఐఎల్ ఇండియా), ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా మరియు ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఈ సందర్భంగా ఎవిడెన్స్ యాక్షన్ సంస్థ కంట్రీ డైరెక్టర్ శ్రీ అంకుర్ గర్ న్యూఢిల్లీ నుండి జూమ్ ద్వారా పాల్గొని, తమ సంస్థ రైతుల కోసం కృత్రిమ మేధస్సు ఆధారంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను మంత్రి గారికి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది తెలంగాణ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి మరియు ప్రత్యేకంగా మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి భవిష్యత్తులో మరిన్ని సేవలను రైతులకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాళ్లుగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఖచ్చితమైన, సమయానుకూల వాతావరణ సమాచారం అందించడం అత్యంత అవసరమని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రైతులకు క్షేత్రస్థాయిలో ఉపయోగపడే సూచనలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

మొదటిపేజీ తరువాయి

రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమీషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'విదేశాలకు సప్లై చేయాలి అంటే ఫెస్టిసైడ్ వాడ కూడదు. క్షేత్ర స్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పిస్తుందా? రైతుల ఉసురు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య ఎందుకు లేదు. 6 నెలల ముందు గన్ని బస్తాలు తెచ్చుకుంటే ఏమయ్యింది. ఇక్కడ పండే సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తున్నారు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. తక్కువ ధరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి ఇక్కడ నాశి రకం సన్న బియ్యాన్ని పేద ప్రజలకి అందిస్తున్నారు. పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది. ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణ నుంచి కేంద్రం తీసుకుంది. ఈ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుంది. ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రధాని పదేపదే చెపుతున్నారు. ధాన్యం సేకరణపై కేంద్రం గతంలో 9 సార్లు పొడిగింపు ఇచ్చింది. ఎప్పుడూ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయలేదు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారు. గతంలో బీర్ఎస్ అదే పని చేసింది. కేంద్రం ఇప్పటి వరకు ఇచ్చిన కోటను పూర్తి చేయలేదు. 52.24 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రంతో ఒప్పందం జరిగింది. ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.

## జనాభా కాదు.. మౌళిక వసతులు ఆలోచించండి !

దేశంలో ప్రస్తుతం ఉన్న జనాభాకే సరైన మౌళిక సదుపయాలు లేవు. విద్య,వైద్యం అందించే స్థితిలో ప్రభుత్వాలు లేవు. అలాగే నిత్యావసరాలు అందడం లేదు. ఉండడానికి ఇల్లు లేదు. దేశంలో అత్యధిక జనాభాకు కనీస గూడు కూడా కరువే. ఘనత వహించిన పాలకుల తీరు కారణంగా ప్రజలు నానా అగచాట్లు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా, వాటిని సకాలంలో సేకరించే యంత్రాంగం లేదు. ఉన్న జనాభాను పనులకు ఉపయోగించుకునే తెలివి లేకుండా పోయింది. ఇదంతా కూడా కేవలం వ్యవస్థాగత లోపంతో పాటు, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం, పరిపాలనానుభం లేకపోవడం ప్రధాన కారణంగా చూడాలి. ఇలాంటి సమయంలో ఈ మధ్య ఎపి సిఎం చంద్రబాబు పిల్లలను కనండి.. డబ్బులు పడేస్తాను అంటూ ప్రచారంతో ఊదరగొడుతున్నారు. తను ఒక్క కొడుకునే కన్నాడు. తన కొడుకు లోకేశ్ కూడా ఒక్క పిల్లాడిని కని మిన్నకున్నారు. చంద్రబాబు పిలుపు ఇంటికి పనికిరాదా అన్నది చెప్పాలి. కనీస మౌళిక వసతులు కల్పించేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారా అన్నది చెప్పాలి. ఇవేవీ కల్పించ కుండా పిల్లలను కని పడేసతే వారికి తిండి,బట్ట, చదువుసంధ్యా, వైద్యం ఎవరు అందిస్తారో చెప్పాలి. ఇందుకు గ్యారెంటీ ఇవ్వగలరా అన్నది చెప్పాలి. ఇప్పుడున్న పిల్లలకు ఈ రకమైన వసతులు కల్పించడానికి ఏం చేస్తున్నారో చంద్రబాబుతో సహా పాలకులంతా ప్రకటించాలి. దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకుని వెళ్లే బదులు ఇలా తిరోగమనం వైపు తీసుకుని వెళ్లే యత్నంలో రాజకీయ కోణం తప్ప మరోటి లేదు. జనాభా నియంత్రణ లేకపోవడంతో దేశంపై ఎంతగా భారం పడుఉతందో చెప్పడం లేదు. ప్రజలు త్యాగాలు చేస్తుంటే... నాయకులు భోగాలు అనుభవిస్తున్నారు. కేవలం సీట్లు పెంచుకోవడం అన్న ధ్యాస తప్ప మరోటి లేదు. జనాభా పెరిగితే రేపటి అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో కోత ఉండదన్న దురుద్దేశం ఇందులో దాగి ఉందనడంలో సందేహం లేదు. దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గిన కారణంగా నియోజక వర్గాల పునర్విభజన జరిగితే, నష్టపోతాం కనుక జనాభాను పెంచాల్సి ఉందని,అందుకు మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలని చంద్రబాబు నాయుడు సెలవిచ్చారు. ఎక్కడకు వెళ్లినా , కార్యక్రమం ఏదైనా జనాభా పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చబుతున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కనే మహిళలకు, పిల్లలకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించారు. మూడవ సంతానానికి రూ.30 వేలు, నాల్గవ సంతానానికి రూ.40 వేలు నగదు సహాయం చేస్తామని, ఆర్థికాభివృద్ధి బాగుంటే మరింత ఎక్కువ ఇవ్వడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. అసలు ఈ పిల్లలను కనడానికి కనీసం ఆస్పత్రి సౌకర్యాలు లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. ముందుగా ఆయా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా రావడం లేదు. ఎవరి ప్రయోజనాల కోసం మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలో చెప్పాలి. పిల్లను కనడం వల్ల వచ్చే సౌలభ్యం ఏమిటో చెప్పాలి. ఈ ప్రోత్సాహకాలు ప్రకటించడం ద్వారా గ్రామీణ మహిళల కుటుంబాల్లో డబ్బు కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఈ విషయం చంద్రబాబు గ్రహించినట్లు లేదు.ప్రోత్సాహకాలు మాత్రమే మహిళలు ఆరోగ్యంగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి, పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగడానికి అవకాశాలు కల్పిస్తాయని భరోసా ఇవ్వగలరా అన్నది చెప్పాలి. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రామికులను సరఫరా చేయడానికి, మహిళలను ఇంటికి పరిమితం చేయడానికి మాత్రమే ఇది ఉపయోగ పడుతుంది. దేశ జనాభా ఇప్పటికే విపరీతంగా పెరిగింది. బాల్యం అంతా వెట్టిలో సాగుతోంది. జనాభా పెరుగుదల దేశంలో అసమానతలను పెంచింది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అభద్రత, హింస, అత్యాచారాలు, అశాంతి పెరిగినట్లుగా అన్ని గణాంకాలు, నివేదికలు తెలియచేస్తున్నాయి. మహిళల విద్య, ఉపాధి, పౌష్టికతకు సంబంధించిన అంశాలలో వెనకబడుతున్నాం. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని సూచించడం ద్వారా గ్రామీణ కుటుంబాల్లో భారం మోపడం తప్ప మరోటి కాదు. పిల్లను కనడానికి సరైన ఆస్పత్రులు లేవు. పెంచడానికి సరైన భద్రత లేదు. పెంచిన తరవాత చదివించేం దుకు సరైన పాఠశాలలు లేవు. వారిని సమర్థులైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అనువైన వాతావరణం లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే మహిళలు పిల్లల్ని కనే క్రమంలో శారీరక, మానసిక మార్పులు, ఒత్తిళ్లకు లోనుకావాల్సి ఉంటుంది. వాటిని అధిగమించడానికి అవసరమైన వైద్యం ఎక్కువ శాతం మహిళలకు అందుబాటులో లేదు. మరీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన మహిళలకు ఇలాంటి సమస్య ఎక్కువ. డోలీ లేకుండా గర్భిణిని తరలించే సౌకర్యం కల్పించని పాలకులు ఇఇ గుర్తుకు రావడం లేదు. సమాజంలో మార్పులు వస్తున్నా, ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగినా ఇంకా మహిళలు అణచివేతకు గురవుతున్నారు. 21 ఏళ్లు నిండినప్పటి నుంచి మహిళల మీదపెళ్లి ఒత్తడి పెరుగుతంది. పెళ్లి అయితే పిల్లలను కనమని ఒత్తిడి కుటుంబ సభ్యుల నుంచి ఉంటుంది. ఇక ప్రోత్సాహకాలు ఇస్తున్నారంటే ఆ ఒత్తిడి మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే చాలా మంది మహిళలు కెరీర్, కుటుంబం రెండింటిని బ్యాలెన్స్ చేసుకోవడంలో అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారు. వెనకటికి లాగా ఉమ్మడి కుటుంబాలు లేవు. నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ప్రభుత్వ అజమాయిషీలో తీసుకుని రావడంపై ముందుగా పాలకలు దృష్టి సారించాలి. ఇస్తామన్న ప్రోత్సాహక డబ్బు ఇందుకోసం వెచ్చించాలి. అందరూ ఉపాధిని హక్కుగా పొందగలిగేలా పరిస్తితిని సృష్టించాలి. స్కూళ్లతో పాటు ఆటస్థలాలు, పార్కులు, సాంస్కృతిక వికాసం కోసం లైబ్రరీలు, పాటలు, డాన్సులు నేర్పే సంస్థలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. అప్పుడు జనాభా నియంత్రణను ఎవ్వరు కూడా పాటించరు.

# అమ్మ మాట - అంగన్వాడి బడిబాట భారీ ర్యాలీ

**తూప్రాన్, మే 30. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ఉమెన్స్ వీక్ చివరి రోజున శనివారం తూప్రాన్‌లో "అమ్మ మాట -- అంగన్వాడి బడిబాట" పేరుతో అవగాహన ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీలో వార్డు కౌన్సి లర్ బొడ్డు రాధాకుమారి శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్వైజర్ వసుమతి, ఏఎస్ఐ, షీ టీమ్స్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, తల్లులు మరియు చిన్నా రులు పాల్గొన్నారు. మూడేళ్లు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రా ల్లో చేర్పించాలని ప్రజలకు అవగా హన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రాథమిక విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ర్యాలీ సందర్భంగా పాల్గొన్న వారు "మూడేళ్లు నిండిన ప్రతి బిడ్డను అంగ న్వాడిలో చేర్పిద్దాం" "పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడే తొలి అడుగు" వంటి నినాదాలతో పట్టణ వీధుల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## -జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి-జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం,మే30(నేషనలిస్ట్ వాయిస్):**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలు వేగవంతం చేసే సకాలంలో పూర్తి చేయాలని అదేవిధంగా జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు తహసీల్దార్ కార్యాలయం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనుల నాణ్యత పురోగతి భవనాల నమూనా మ్యాపులను పరిశీలించారు. విద్యార్థులకు భవిష్యత్తులో అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా అన్ని ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణానికి అనుసంధాన రహదారులు అంతర్గత రోడ్లు విద్యుత్ సరఫరా తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పిల్లల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తోందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను అందించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే లక్ష్యంతో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి సాదా బైనామా భూ సర్వేలకు సంబంధించిన దరఖాస్తులు వాటి పరిష్కార పురోగతిని తహసీల్దార్ కిషోర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్క రించి సకాలంలో సేవలు అందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. అలాగే అశ్వారావుపేట మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధి కారులకు సూచించారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలు ఫిర్యాదులను తెలుసుకున్నారు. ప్రజల వినతులను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా బాధ్యతాయుతంగా సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల పురోగతి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష



నిర్వహించారు. అశ్వారావుపేట మండలంలో మొత్తం 957 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిలో 926 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు వివరించారు. వీటిలో 123 ఇండ్లు బేస్ లెవల్‌లో 189 ఇండ్లు రూఫ్ లెవల్‌లో 403 ఇండ్లలో స్లాబ్ పనులు పూర్తికాగా 200 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంకా 31 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 136 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 129 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమై 52 ఇండ్లు పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్తయిన చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జూన్ 2వ తేదీన గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక పరిపాలనా సహకారం అందిస్తూ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న విద్యా గృహ నిర్మాణ రెవెన్యూ సేవల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మదన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం,మే30(నేషనలిస్ట్ వాయిస్):**

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ఎస్ఐ, ఏఎస్ఐ, ఏఆర్ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ లను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం యోగా ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# బాలికల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

## -జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, మే30(నేషనలిస్ట్ వాయిస్):**

బాలికల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కౌమారదశ బాలికలతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై బాలికలు నిర్వహించిన మాక్ పార్లమెంట్‌ను పరిశీలించారు. బాల్య వివాహాల నిర్మూలన మహిళల భద్రత మహిళా హక్కులు విద్య ప్రాధాన్యత వంటి అంశాలపై బాలికలు నిర్వ హించిన చర్చలను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ ద్వారా బాలికలకు పార్లమెంటరీ వ్యవస్థ చట్టసభల పనితీరు ప్రశ్నోత్తరాల సమయం బిల్లుల ప్రవేశపెట్టడం చట్టాల రూప కల్పన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళా సాధికారత ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల పాత్ర సామాజిక బాధ్యతలు నాయకత్వ లక్షణాల అభివృద్ధి వంటి అంశాలపై చర్చలు నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన మహిళల భద్రత మహిళా హక్కులు సమాజ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం వంటి కీలక అంశాలను మాక్ పార్ల మెంట్ లో ప్రస్తావించారు. అనం తరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లా డుతూ బాలికల్లో నాయకత్వ లక్షణాలు ఆత్మవిశ్వాసం నిర్ణయ సామర్థ్యం సామాజిక బాధ్యత పెం పొందిం చేందుకు ఇటువంటి కార్య క్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ చట్టసభల పనితీరు చట్టాల రూపకల్పన ప్రక్రియ ప్రజాప్రతినిధుల బాధ్యతలు పౌరుల హక్కులు బాధ్యతలపై అవగాహన కల్పించడమే మాక్ పార్లమెంట్ నిర్వహణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 15 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల కౌమారదశ బాలికల కోసం ప్రత్యేకంగా 529 స్నేహ గ్రూపులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల తరహాలో ఏర్పాటు చేసిన ఈ స్నేహ గ్రూపుల ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలు సామాజిక చైతన్యం పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ స్నేహ గ్రూపుల సభ్యులైన బాలికలతోనే మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు వెల్లడించారు. పార్లమెంట్ ఎలా పనిచేస్తుంది ప్రజలకు సంబంధించిన అంశాలు ఎలా చర్చకు వస్తాయి బిల్లులు ఎలా ప్రవేశపెడతారు చట్టాలు ఎలా రూపొందుతాయి వంటి అంశాలను బాలికలు తెలుసుకోవడం అవ సరమని కలెక్టర్ అన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో చర్చలు వాదో పవాదాలు కీలకమైనవని ప్రతి చట్టం ప్రజల అవసరాలు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించ బడుతుందని తెలిపారు. చట్టాలను రూపొందించడం శాసన వ్యవస్థ బాధ్యత కాగా వాటిని అమలు చేయడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని కలెక్టర్ వివరించారు. చట్టాల అమలు తీరును న్యాయవ్యవస్థ పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అనేది ప్రజల భాగస్వామ్యంతో నడిచే గొప్ప




వ్యవస్థ అని దాని గురించి ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలన మహిళల భద్రత మహిళా హక్కులు వరకట్న నిషేధం లింగ సమానత్వం బాలికల విద్య వంటి అంశాలపై కౌమారదశలోనే అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. విద్యతో పాటు సామాజిక రాజ్యాంగ రాజకీయ అంశాలపై అవగాహన కలిగి ఉంటే బాలికలు భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని తెలిపారు. అనంతరం బాలికలు జిల్లా పోలీసు సూపరిం టెండెంట్ రోహిత్ రాజుతో నిర్వ హించిన ముఖాముఖి కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సమాజంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై బాలికలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి సరఫరా వల్ల యువత కుటుంబాలపై పడుతున్న ప్రతికూల ప్రభావాలు బెల్ట్ షాపులు గుడుంబా వంటి మద్యపాన వ్యసనాల కారణంగా చిన్న వయస్సులోనే యువత బానిసలుగా మారుతున్న పరిస్థితులు, వాట్సాప్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా అపరిచితులతో పరిచయాల వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న బాల్య వివాహాల సమస్యలపై చర్చ జరిగింది. ఈ అంశాలపై ఎస్పీ బాలికలకు చట్టపరమైన నిబంధనలు భద్రతా చర్యలు జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, బాలలపై హింస, గృహహింస నివారణ, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. సమాజంలో బాలికలు ధైర్యంగా ముందుకు సాగేందుకు తమ హక్కులను తెలుసుకొని వినియోగించు కోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీ ణాభివృద్ధి అధికారి విద్యాచందన, అడిషనల్ డి ఆర్ డి ఓ బి.నీలేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సోయం సుజాత, జడ్పీ సీఈఓ అండ్ డీఈఓ నాగలక్ష్మి, సీపీఓ సంజీవరావు, డీడబ్ల్యూఓ స్వర్ణ లెనినా, డీపీఎంలు, ఏపీఎంలు, కిషోర బాలికల సంఘాల సభ్యులు, ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**మందమర్రి, మే 30 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజారోగ్యమే ప్రధాన లక్ష్యంగా థీ సన్స్ ఆఫ్ థండర్ సత్క్రియ వరల్డ్ వైడ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలోని ఫస్ట్ బిలీవర్స్ థండర్ చర్చ్ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఇవాంజలిన్ ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ డైసీ లు పాల్గొని, ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ప్రజలకు హెచ్‌బీ, రక్తంలో చక్కెర స్థాయి (ఆర్‌బీఎస్), ఎత్తు, బరువు తదితర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జూపాక సోలోమన్, జూపాక సుజాలత లు మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామన్నారు.ఈ శిబిరంలో 80 మందికి పైగా ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# కలెక్టర్ ప్రశంసలు అందుకున్న ఏర్గట్ల కిశోర బాలికలు

**ఏర్గట్ల, మే 30 : నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

ఏర్గట్ల : జిల్లా స్థాయిలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో ఏర్గట్ల మండల కిశోర బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అందరి ప్రశంసలు అందుకున్నారు. ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా, ఐకేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన మహిళా వారోత్సవాలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలికల ప్రదర్శనకు ముగ్ధులైన కలెక్టర్, వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఐకేపీ మండల ఏపీఎం కుంట గంగాధర్ వెల్లడించిన వివరాల ప్రకారం, మండలంలోని 16 కిశోర బాలికల సంఘాల నుండి నూనె శ్రీనిధి, అశ్విని, సుహాన, పర్వీన్ లు ఈ కార్యక్రమానికి ఎంపికయ్యారు. మాక్ పార్లమెంట్‌లో డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించిన నూనె శ్రీనిధి, బాలికలు సమాజంలో ఎలా ఉండాలి, తమను తాము ఎలా రక్షించుకోవాలి అనే అంశంపై ఇచ్చిన అద్భుత ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అశ్విని, సుహాన, పర్వీన్‌లు మహిళా సంక్షేమ మంత్రి మరియు ఎమ్మెల్యేలుగా బాధ్యతాయుతమైన పాత్రలను పోషించి మెప్పించారు. ఈ ప్రతిభను గుర్తించిన కలెక్టర్ రాష్ట్ర స్థాయిలో జరగనున్న కిశోర బాలికల మాక్ పార్లమెంట్‌కు నూనె శ్రీనిధిని ఎంపిక చేసినట్లు ప్రకటించింది.





# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 30 (నేషనలిస్ట్ వాయిస్):**

రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎసిసి ప్రాంతంలో గల హనుమాన్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి, నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, దాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వాసవి, అంబికా సాయి, సప్తగిరి రైస్ మిల్లులతో పాటు సారంగపల్లి, పొన్నారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, ధాన్యం దిగుమతి, సిఎంఆర్ ప్రక్రియలను పరిశీలించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాం తరాలు లేకుండా పారదర్శ కంగా, వేగంగా నిర్వహిం చాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసి తరలించిన మొక్కజొన్నలను సైతం గోదాములలో నిలువ చేయాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండలంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహశీల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చేత – ప్రజల కొరకు ఏర్పడిన ప్రజాస్వామ్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 30 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజల చేత – ప్రజల కొరకు ఏర్పడిన ప్రజాస్వామ్యం మన దేశంలో కొనసాగుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లా డుతూ, భారత రాజ్యాంగం ద్వారా రాజ్యాధికారాన్ని చేపట్టే వారిని ఎన్నుకునే శక్తివంతమైన ఓటు హక్కు ప్రజలకు కల్పించబడిందని తెలిపారు. రాజ్యాంగం దేశాల వారీగా వివిధ రకాలుగా ఉంటుందని, మన దేశంలో అమలులో ఉన్న రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉన్నామని తెలిపారు. శాసన సభ, పార్లమెంట్, సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్, స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకునే స్వేచ్ఛ కలిగి ఉన్నామని, రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, సరైన నాయకులను ఎన్నుకునే స్వేచ్ఛ, హక్కు ప్రతి ఓటరుకు ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో ప్రజలకు కల్పించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజలకు కల్పించిన హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలని తెలిపారు. విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, జ్ఞానం సంపాదించుకోవాలని, హక్కులు, చట్టాలు తెలుసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులు ఆత్మ రక్షణ విద్య నేర్చుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల కోసం పడుతున్న కష్టాలు తెలుసుకోవాలని, ఏకాగ్రత, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మహిళల రక్షణ, పోషణ, స్వావలంబన, సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దేశంలో అనేక రకాల మతాలు, కులాలు, విభిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ అందరం కలిసి జీవిస్తున్నామని, మనది యువ భారత దేశమని, దేశ భవిష్యత్తు యువతదేనని అన్నారు. భౌగోళికంగా, ఆర్థికంగా మన దేశం పటిష్టంగా ఉందని, దేశ భవిష్యత్తులో విద్య అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని తెలిపారు. అక్షరాస్యతలో మంచిర్యాల జిల్లాలో ముందంజలో ఉంచాలని, జిల్లా ప్రజల సంక్షేమం కోసం అధికార యంత్రం సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో దేవాలయాలపై దుండగుల విధ్వంసం

### మూలవిరాట్టును కిందపడేసి, విగ్రహాలు ధ్వంసం..


### మరో ఆలయంలో చోరీ

### నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని భక్తుల డిమాండ్


**తూప్రాన్, మే 30. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



తూప్రాన్ పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన దేవాలయాల విధ్వంస ఘటన తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని దుండగులు పట్టణంలోని పురాతన, చారిత్రక కూర్మ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంపై దాడికి పాల్పడి ఆలయంలోని పవిత్రతను భంగం చేశారు. దుండగులు ఆలయ ప్రధాన గేట్లను బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి, స్వామి వారి మూలవిరాట్టును కింద పడేసినట్లు తెలిసింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న రామానుజల విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో పాటు







గర్భగుడిలోని పూజా సామగ్రిని చిందరవందరగా పారేసి విధ్వంసం సృష్టించారు. అంతటితో ఆగకుండా సమీపంలోని నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయంను కూడా లక్ష్యంగా చేసుకున్న దుండగులు, ఆలయ తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించి అమ్మవారికి అలంకరించిన పుస్తెలు, మట్టెలను అపహరించినట్లు సమాచారం. శనివారం ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు, నిర్వాహకులు ఈ ఘటనను గుర్తించి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే ఆలయ కమిటీ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తు చేపట్టారు. దేవాలయాల పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై హిందూ సంఘాలు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పవిత్ర దేవాలయాలపై దాడి చేసి విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి ఘటనలను ప్రభుత్వం, పోలీసులు అత్యంత సీరియస్‌గా తీసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. స్థానికంగా ఈ ఘటన తీవ్ర సంచలనం సృష్టించగా, దేవాలయాల భద్రతపై భక్తుల్లో ఆందోళన నెలకొంది. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# క్యాతనపల్లి మున్సిపల్ అభివృద్ధే ధ్యేయం

## –కౌన్సిల్ సమావేశాల్లో పలు తీర్మానాలు ఆమోదం–క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 30 (నేషనలిస్ట్ వాయిస్):**

క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపల్ కౌన్సిల్ పనిచేస్తుందని ఈ మేరకు కౌన్సిల్ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించడం జరిగిందని జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి రాజా రమేష్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ సంధ్యారాణి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు అంశాలతో కూడిన ఎజెండాను మున్సిపల్ రెవెన్యూ అధికారి కే సతీష్ కౌన్సిల్ సభ్యులకు వివరించగా, నాలుగు అంశాలను కౌన్సిల్ సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి మాట్లాడుతూ, పట్టణంలో కోతుల బెడద నివారించేందుకు 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పట్టణంలో కోతులను పట్టేందుకు తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 60వేల రూపాయలతో మున్సిపాలిటీ పరిధిలో నీటి సరఫరా, విద్యుత్ దీపాల కొరకు అత్యవసర సమయంలో మరమ్మత్తులు, సామాగ్రి కొనుగొలు కొరకు పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు, తొలగించుటకు, ఇతర పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు 2 లక్షల రూపాయల వ్యయంతో రెండు జెసిబిలను అద్దె పద్దతిన తీసుకొనుటకు తీర్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణకు 4 లక్షల రూపాయల వ్యయంతో రెండు నెలల కొరకు రెండు




ట్రాక్టర్లు, ఆరుగురు లేబర్లు, ఇద్దరు డ్రైవర్లను అద్దె పద్దతిన తీసుకొనుటకు కౌన్సిల్ ఆమోదించిందని తెలిపారు. అనంతరం మున్సిపల్ నిధులతో కొనుగోలు చేసిన నాలుగు స్వచ్ఛ ఆటోలను కౌన్సిల్ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, మున్సిపాలిటీ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్, కౌన్సిల్ సభ్యులు, డిఈ ఎం సుమతి, ఎంఏఈ జి ఆశ్రిత్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఫిష్ మార్కెట్, ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్

### రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 30 (నేషనలిస్ట్ వాయిస్):**




జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజు ల జీవనోపాధి కొరకు జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంతో పాటు మందమర్రిలో ఫిష్ మార్కెట్ తోపాటు ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ కోరారు. గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖలు, క్రీడలు, యువజన సేవలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి, పలు సమస్యలపై ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ, జిల్లాలో నివసిస్తున్న ముదిరాజ్ లు తమ జీవనోపాధి కొరకు కులవృత్తి అయిన చేపల పట్టి, వాటిని అమ్మి, వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, జిల్లాలో చాలా కుటుంబాలు చేపల వృత్తి మీదనే జీవిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో దీనిపైన జీవిస్తున్న ముదిరాజ్ కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ముదిరాజ్ ల ఆర్థిక స్వలంబన, అభివృద్ధి కొరకు మంచిర్యాల, మందమర్రి ప్రాంతాలలో ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడంతో పాటు దానికి కావలసిన స్థలం, నిధులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని

# అందరూ సోదరభావంతో మెలగాలి

**ఏర్గట్ల, మే 30, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

ఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, చట్ట పరమైన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎంఆర్ఓ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు మరియు మైనారిటీల పట్ల కులపరంగా లేదా ఇతర కారణాలతో వివక్ష చూపరాదని, అలా వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలందరూ సోదరభావంతో ఐక్యంగా జీవించాలని అధికారులు సూచించారు." ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల రెవెన్యూ పరిశీలకులు సదానంద్, ఏపీఎం (ఐకేపీ) గంగాధర్, ఏఎస్ఐ లక్ష్మణ్ నాయక్, సీఆర్పీ గంగా ప్రసాద్, ఐకేపీ సీసీ రవికుమార్, జీపీవో భూమన్న, పంచాయతీ కార్యదర్శి అనిల్, కారోబార్ రాకేష్ పాల్గొన్నారు.




# గ్రామ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్

**పిట్లం నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ మే 30**



కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కంబాపూర్ గ్రామ సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్ గ్రామ అభివృద్ధి కోసం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని విధాల గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న సర్పంచ్ ను గ్రామ ప్రజలు అభినందించారు వేసవి కాలం దృశ్య నీటి వసతి మురికి కాలువల శుభ్రత మరియు ఈరోజు వీధిలైట్లు అమర్చడం జరిగింది నన్ను ఎన్నుకోబడిన గ్రామ ప్రజలకు ఇలాంటి ఇబ్బంది వచ్చిన వెనువెంటనే పరిష్కరించడం ప్రజలతో మమేకమై వారి సూచనల ప్రకారం గ్రామ పెద్దలు నాకు సహకరిస్తున్నందున వారికి మరియు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా ఫిర్యాదు అందిన వెంటనే పరిష్కరించడం నా యొక్క బాధ్యత అని కంబాపూర్ గ్రామ సర్పంచ్ తెలియజేశారు గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు

# యువత క్రీడలో ముందుకు రావాలి-సర్పంచ్

**చేగుంట మే 30( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

చేగుంట మండలం పోలంపల్లి యువకులు నిర్వహించిన పి పి ఎల్- టు క్రికెట్ టోర్నమెంట్ను సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి ప్రారంభి ంచారు. ఆమె మాట్లాడుతూ యువత క్రియల ముందుకు వచ్చి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించి మంచి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడలో ప్రతిభ కనబరిచేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు



# అమ్మ మాట అంగన్వాడి బాట

**పిట్లం నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ మే 30**

పిట్లం కామరెడ్డి జిల్లా పిట్లం మండలం అల్లాపూర్ గ్రామంలో నేడు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ విజయ విజయ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లో పిల్లలకు ప్రభుత్వ అందించిన దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ సర్పంచ్ విజయ పోచయ్య మరియు ఉప సర్పంచ్ అంగన్వాడి టీచర్ గ్రామ యువకులు మహిళలు తదితరు లు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోత్కు సుదర్శన్ కు ఘన సన్మానం





**మందమర్రి, మే 30 (నేషనలిస్ట్ వాయిస్):**

పీఎస్టిఎస్ ఆత్మీయ సమ్మేళనం శనివారం కరీంనగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు, చాటర్ ప్రెసిడెంట్, పాస్ట్ ప్రెసిడెంట్, ప్రస్తుత డిస్ట్రిక్ట్ చైర్మన్ సోత్కు సుదర్శన్ లైన్స్ క్లబ్ తరపున పేద ప్రజలకు చేసిన సేవలకు, నూతన సభ్యులను చేర్పించుటకు కృషి చేసినందుకు మందమర్రి క్లబ్ ను మరింత ముందుకు తీసుకు పోతున్న సందర్భంగా ఆల్ ఇండియా లైన్స్ క్లబ్ కౌన్సిల్ చైర్మన్ ఘట్టమనేని బాబురావు డిస్టిక్ గవర్నర్, పాస్ట్ డిస్టిక్ గవర్నర్ సుదర్శన్ ను అభినందిస్తూ, ఘనంగా సన్మానించారు. గత 15 సంవత్సరాల నుంచి మందమర్రి లైన్స్ క్లబ్ లో వందలాది సేవా కార్యక్రమంలు నిర్వహించి, లైన్స్ క్లబ్బుకు సేవలు అందించారని, ఘట్టమనేని బాబు రావు, సుదర్శన్ సేవాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూసాల వెంకటరత్నం, సోత్కు రత్నజానకి, పూసల సుజాత లు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి





**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 30**

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా శక్తి వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే 42 స్వయం సహాయక సంఘాలకు రూ.4 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజ్ అందజేశారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు ఉత్తమంగా పనిచేసిన ఐదు ఏఎల్ఏఫ్ లకు సన్మానం చేశారు. ఉల్లాస్ కార్యక్రమంలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల ఆర్థికాభివృద్ధి,సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతోందని, ఈ పథకం వల్ల మహిళలందరూ సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేర్లపైనే మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పరిగి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరిగిందని, తాజాగా మరో 2000 ఇళ్లను మహిళల పేర్లపై మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. కొత్త రేషన్ కార్డులను అందజేయడం జరుగుతోందని,ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించే పథకాన్ని జూన్ 2వ తేదీ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి

## -పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి జగన్.

## -పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వినూత్న నిరసన చేపట్టిన యూత్ కాంగ్రెస్ నాయకులు





**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 30**

యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ, గ్రామ స్థాయి నుంచి సంస్థాగత పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి జగన్ సూచించారు. శనివారం పరిగిలోని ఎమ్మెల్యే నివాసంలో పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయడంతో పాటుగా ప్రజలకు చేరువగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషీ చేయాలని పిలుపునిచ్చారు. పరిగి నియోజకవర్గంలోని వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో యూత్ కాంగ్రెస్ కమిటీలను మరింత బలోపేతం చేసి, పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పరిగి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ను భుజాన మోసుకుంటూ, కారును తాడుతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ ధరల పెంపు విధానాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల ను పట్టుకున్న తొర్రూర్ పోలీసులు

## - ఇద్దరిపై కేసు నమోదు - రైతు లారా తస్మాత్ జాగ్రత్త- నకిలీ విత్తనాల తో మోసపోకండి డి ఎస్ పి క్రిష్ణ కిషోర్

**తొర్రూరు మే 30(నేషనలిస్ట్ వాయిస్).**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం కేక్యా తండా గ్రామంలో నకిలీ విత్తనాలను అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు గుర్తించి వారిపై కేసు నమోదు చేసినారు. టేక్ కేర్ అండ్ జాటోత్ వెంకన్న కు అతని అల్లుడు బర్మాత్ సోమన్న నకిలీ విత్తనాలు అందించి అతని ద్వారా గ్రామంలో 28 కేజీల నకిలీ విత్తనాలు అమ్ముతుండగా పోలీసులు ఆధారాలతో పట్టుకొని ఇరువురిపై కేసు నమోదు చేసినారు. నకిలీ విత్తనాల ద్వారా రైతులు మోసపోవద్దని తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ సిఐ గణేష్ ఎస్సై మహేందర్ రెడ్డి కోరినారు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించే క్రమంలో రైతులను మోసగించవద్దని నకిలీ విత్తనాలను మునుముందు కూడా ఎవరైనా అమ్మినచో మెరుపుదారులతో కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని తెలిపినారు. రైతులు కూడా తక్కువ ధరకు వస్తున్నాయని వాటిని కొనవద్దని మంచి విత్తనాలను ఎన్నుకొని రైతులు వ్యవసాయంలో లాభాలు పొందేవిధంగా,చూసుకోవాలని అధిక దిగబడి పొందాలని కోరినారు.

# వరి ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి






**జడ్చర్ల (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ ) మే 30 2026**

వరి ధాన్యం కొనుగోళ్లపై మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి లిరాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ధాన్యం తరలింపు, చెల్లింపుల ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.

# తెలంగాణ రాజకీయాలపై చంద్రబాబుతో మల్లెంపాటి అప్పారావు కీలక భేటీ

## తెలంగాణలో పార్టీ పునర్వైభవం, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 30**

మంగళగిరి, శనివారం:తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడును కలిసి తెలంగాణ రాజకీయాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలు, పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను మరింత చైతన్యవంతం చేసే అంశాలపై అభిప్రాయాల మార్పిడి జరిగింది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చ జరిగినట్లు తెలిసింది.తెలంగాణలో పార్టీకి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయడం, యువత, మహిళలు, మేధావులు, వివిధ వర్గాల ప్రజలను పార్టీ వైపు ఆకర్షించే కార్యాచరణపై ప్రత్యేకంగా చర్చించినట్లు సమాచారం.ప్రజా సమస్యలను ప్రజల మధ్యకు తీసుకెళ్లడం, ప్రజా ప్రయోజనాల కోసం పార్టీ పోరాటాలను మరింత విస్తృతం చేయడం, కార్యకర్తలతో నిరంతర సమన్వయంతో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలు కూడా సమావేశంలో ప్రాధాన్యత పొందినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్వైభవానికి క్షేత్రస్థాయిలో మరింత చురుకైన కార్యాచరణ అవసరమనే అభిప్రాయం ఈ భేటీలో వ్యక్తమైనట్లు తెలిసింది. భవిష్యత్ రాజకీయ పరిణామాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

ఈ భేటీ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే సమావేశంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును కలిసిన ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు. ఖమ్మం నగర నాయకులు రాయల కోటేశ్వరరావు. నామా ఉపేందర్. పరిటాల నాగార్జున.మల్లెంపాటి లహరిన్





# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న చిన్నారి వర్షిని సన్మానించిన పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు

**పెబ్బేరు మే30 నేషనలిస్ట్ వాయిస్**

కీబోర్డ్ వాయిద్యంలో ప్రతిభ కనబరిచి "గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో" చోటు దక్కించుకున్న చిన్నారి నలవాల అభివర్షిని తేజను పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. పెబ్బేరు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, టీవీ5 స్ట్రింగర్ నలవాల విజయ్ రాణి దంపతుల కుమార్తె అయిన అభివర్షిని తేజ, చదువుతో పాటు సంగీత రంగంలోనూ ప్రతిభ చాటుతోంది. ఇటీవల నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచింది.ఈ ఏడాది ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లోని జొరాస్ట్రియన్ క్లబ్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో "సామూహిక కీబోర్డ్" ప్లే కార్యక్రమం నిర్వహించగా....22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు గంటపాటు నిర్విరామంగా సరళ స్వరాలు వాయించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన 777 మంది ఎంపిక కాగా, అందులో నలవాల అభివర్షిని తేజ కూడా చోటు దక్కించుకుంది.

ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆమెకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపుతో పాటు మెడల్, సర్టిఫికేట్ ప్రదానం చేశారు.తోటి జర్నలిస్టు విజయ్ కూతురి విజయాన్ని పురస్కరించుకొని "పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్" మరియు కమిటీ సభ్యులు అభివర్షిని తేజను శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.సన్మానం సందర్భంగా మాట్లాడిన అభివర్షిని తేజ, తనకు లభించిన ఈ గౌరవాన్ని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తన తాత "దివంగత నలవాల కర్రెన్నకు" అంకితం చేస్తున్నట్లు భావోద్వేగంగా తెలిపింది. ఆమె సాధించిన విజయంపై కుటుంబ సభ్యులతో పాటు పాత్రికేయులు, స్కూల్ మేనేజ్మెంట్ హర్షం వ్యక్తం చేశారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి.. మహిళా సంఘాలకు రూ. 1.95 కోట్ల చెక్కు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**హుజురాబాద్/జమ్మికుంట మే 30 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

మహిళలు ఆర్థికంగా ఎదిగి, ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, జమ్మికుంట పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం ఉమెన్స్ వీక్ (మహిళా వారోత్సవాల) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, అధికారులు మాట్లాడుతూ, మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటునందిస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాల సభ్యులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మున్సిపాలిటీ తరపున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ ఉమెన్స్ వీక్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఉత్తమ సమాఖ్యలు, ఉత్తమ మహిళా సంఘాలకు ప్రత్యేక పురస్కారాలను అందజేసి అభినందించారు.అదేవిధంగా కొత్త సంఘాల ఏర్పాటు, లోన్ మేళా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా 16 మహిళా సంఘాలకు సంబంధించిన రూ. 1 కోటి 95 లక్షల రూపాయల భారీ జంబో బ్యాంకు లింకేజీ చెక్కును మున్సిపల్ చైర్మన్, అధికారులు కలిసి మహిళలకు అందజేశారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులు ఆయా రంగాలలో తాము తయారు చేసిన ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను చైర్మన్ పరిశీలించి, వారి ప్రతిభను కొనియాడారు.ఈ అట్టహాసపు కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్ ఎం మదర్, మేనేజర్ రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొలుగూరి సురేష్, చుంచు రమాదేవి, చందా రాజు, ఫిరోజ్, పాతకాల మౌనిక, శ్రీపతి స్వర్ణలత, మంద రాధ, ఎగిత సుజాత, దిడ్డి కోమల పాల్గొన్నారు. వారితో పాటు సి.ఎల్.ఆర్పిలు జ్యోతి, మంజుల, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు కవిత, కార్యదర్శి గీత, స్వర్ణరేఖ, టి.ఎల్.ఎఫ్.ఆర్పి, ఆర్పిలు, ఓబీలు మరియు పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# పరిగిలో ఘనంగా సిఐటియూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) మే 30**

సిఐటీయు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరిగిలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నాయకులు సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పి రామకృష్ణ మాట్లాడుతూ.. భారతదేశ కార్మిక ఉద్యమ చరిత్రలో సిఐటీయు స్థాపన ఒక కీలకమైన మలుపు, శ్రామిక వర్గాల హక్కుల రక్షణ కోసం, దోపిడీ లేని సమాజం కోసం నిరంతరం సిఐటీయు పోరాటం చేస్తుదన్నారు. సిఐటీయు కేవలం వేతనాలు, అలవెన్సుల పెంపు కోసమే కాకుండా సమాజంలో సమూల మార్పు కోసం పోరాడుతుందన్నారు. ప్రస్తుతం సిఐటీయు దేశంలోని అతిపెద్ద కేంద్ర కార్మిక సంఘాలలో ఒకటిగా ఎదిగిందని, దేశవ్యాప్తంగా కోట్లాది మంది సభ్యులతో ఉన్నది తెలంగాణ రాష్ట్రంలో, వంటి అనేక జిల్లాలో పటిష్టమైన కార్మిక శ్రేణిని కలిగి ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, అసంఘటిత రంగ కార్మికుల (ఆశా, మున్సిపల్ వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు, ఎలక్ట్రిషన్,ఆర్టీసీ,భవన నిర్మాణ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికుల కోసం, మొదలైన వారు) కనీస వేతనాల కోసం సిఐటీయు నేటికీ నిరంతరం ఉద్యమిస్తూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ ,సుజాత సరూప, కిష్టప్ప, రాము ప్రశాంత్ రఘు, జంగయ్య, రామస్వామి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

**పెద్దపల్లి జిల్లా: మే-30 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ఎనిమిది జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా శైలజా రామయ్యర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,000 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. గత పుష్కరాల అనుభవాలు, భక్తుల రద్దీ, పుణ్యస్నానాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్లు, పుణ్యక్షేత్రాలను టైర్-1, టైర్-2 విభాగాలుగా వర్గీకరించినట్లు వెల్లడించారు.ధర్మపురి, భద్రాచలం వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలు టైర్-1 కింద ఉండగా, ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్య శాఖల ద్వారా రూ.645 కోట్లు, ఇతర శాఖల ద్వారా రూ.120 కోట్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. టైర్-2 ప్రాంతాల్లోని ఘాట్ల అభివృద్ధికి ప్రాధాన్య శాఖల ద్వారా రూ.86 కోట్లు, ఇతర శాఖల ద్వారా రూ.49 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అదనంగా ప్రత్యేక ప్రాజెక్టుల కోసం రూ.100 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు.జిల్లాల వారీగా చేపట్టాల్సిన పనులను గుర్తించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించాలని, ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని సూచించారు.పుష్కర ఘాట్ల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, పార్కింగ్ స్థలాలు, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలు, తాత్కాలిక వసతి కేంద్రాలు, సమాచార కేంద్రాలు, ట్రాఫిక్ నిర్వహణ, భక్తుల రాకపోకల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పుష్కర క్షేత్రాలకు వెళ్లే అన్ని అప్రోచ్ రోడ్లను విస్తరించి మెరుగుపరచాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గోదావరి పుష్కరాలు ప్రారంభానికి ముందే అన్ని అభివృద్ధి పనులు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఏనుగుల వెంగళరావు కి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరిన బీసీ సెల్ నాయకులు వెలిశాల రమేష్

అందరినీ కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషిచేస్తాడు వెంగళరావు..రమేష్

కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి వెంగళరావు :రమేష్

కష్టకాలంలో పార్టీ జండా ను తన భుజాలపై వేసుకుని ఎవరికీ భయపడకుండా ముందు నడిచిన వ్యక్తి ఏనుగుల వెంగళరావు:వెలిశాల రమేష్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 30.**

కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండల బిసి సెల్ నాయకులు వెలిశాల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం నూతనంగా ఏర్పాటు చేస్తున్న మండల కమిటీ లో అధిష్టానం ఏనుగుల వెంగళరావు ను గుర్తించి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్ష పదవి కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా ఎవరికి అదరకుండా బెదరకుండా పార్టీ జెండాను తన భుజాలపై వేసుకుని కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకుడు వెంగళరావు,బిసి సమాజికవర్గాని చెందిన వెంగళరావు అన్ని కులాలకు సుపరిచితుడు గా ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా మండలంలో తన వంతు సహాయం అందిస్తూ ముందుంటాడు,కాంగ్రెస్ పార్టీ లో అన్ని అర్హతలు ఉన్న నాయకుడు వెంగళరావు అధిష్టానం వెంగళరావు కష్టాన్ని గుర్తించి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ నాయకులు వెలిశాల రమేష్ తెలియజేశారు

# కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు సోషల్ మీడియాలో మద్దతు వెల్లువ

## అభివృద్ధి, పారదర్శక పరిపాలనకు నెటిజన్ల ప్రశంసలు

**జనగామ, మే30 (నేషనలిస్ట్ వాయిస్):**

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ చేపడుతున్న ప్రజా సంక్షేమ చర్యలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవకు సోషల్ మీడియాలో విశేష స్పందన లభిస్తోంది. ఆయన పనితీరును ప్రశంసిస్తూ నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, వీడియోలు, సందేశాలు పంచుకుంటున్నారు.జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అధికారిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనుల పర్యవేక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనా విధానం వంటి అంశాలు ఆయనకు మంచి పేరును తీసుకొచ్చాయని పేర్కొంటున్నారు.ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి వేగంగా స్పందించడం, అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి చర్యలను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఇటీవల ఆయన నిర్వహించిన పర్యటనలు, సమీక్ష సమావేశాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.జిల్లాలో పారదర్శక పరిపాలన, బాధ్యతాయుతమైన అధికార నిర్వహణకు కలెక్టర్ కట్టుబడి ఉన్నారని పలువురు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్న ఆయనకు ప్రజల నుంచి సానుకూల స్పందన మరింత పెరుగుతోందని వ్యాఖ్యానిస్తున్నారు.

అయితే ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారుల పనితీరుపై ప్రశంసలతో పాటు విమర్శలు కూడా సహజమేనని, ప్రజాభిప్రాయాలను గౌరవిస్తూ ప్రజాసేవను మరింత మెరుగు పరచాలని పలువురు సూచిస్తున్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కొనసాగిస్తున్న సేవలకు ప్రజల్లో విశేష ఆదరణ వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది.




# అపజయాలను జయించి.. కోచింగ్ లేకుండానే 'జీఎస్టీ ఇన్‌స్పెక్టర్'గా నిలిచిన శంకరపట్నం యువకుడు!

**శంకరపట్నం, మే 30 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

పట్టుదల, కష్టపడే తత్వం, స్పష్టమైన లక్ష్యం ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించి విజయాన్ని అందుకోవచ్చని శంకరపట్నం మండలానికి చెందిన యువకుడు భూమా అరవింద్ ముదిరాజ్ నిరూపించాడు. ఎలాంటి కోచింగ్ సెంటర్ సహాయం లేకుండా స్వయంకృషితో చదివి స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) నిర్వహించిన కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ (సీజీఎల్) పరీక్షలో జీఎస్టీ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపిక కావడంతో పాటు తెలంగాణ రాష్ట్ర టాపర్‌గా నిలవడం విశేషం.సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన అరవింద్ తల్లిదండ్రులు భూమా వసంత, సంపత్‌లు. ఒక ఎకరం పొలం, కూలి పనులు, కులవృత్తిపై ఆధారపడే కుటుంబంలో పెరిగిన ఆయన చిన్నప్పటి నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచాడు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు విద్యను ఆయుధంగా భావించి పిల్లలను ఉన్నత చదువులు చదివించారు.బీటెక్ పూర్తి చేసిన అనంతరం వచ్చిన ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలను పక్కనబెట్టి ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకున్న అరవింద్, ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. అయితే తన లక్ష్య సాధనకు అక్కడి జీవితం అనుకూలంగా లేదని భావించి స్వగ్రామానికి తిరిగి వచ్చి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు. ఇంట్లోనే ఉంటూ రోజుకు అనేక గంటలు క్రమశిక్షణతో చదివి తన కలను సాకారం చేసుకున్నాడు.ఈ ప్రయాణంలో ఎన్నో అవమానాలు, విమర్శలు ఎదురైనా వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాడు. బంధువులు, పరిచయస్తులు చేసిన వ్యాఖ్యలను సవాలుగా తీసుకుని మరింత పట్టుదలతో చదివాడు. ప్రతి వారం ఒక సబ్జెక్టును పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకుని దానికి కట్టుబడి ఉండటం ఆయన విజయానికి ప్రధాన కారణమైంది. దేశవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది అభ్యర్థులు పోటీ పడిన ఎస్ఎస్సీ-సీజీఎల్ పరీక్షలో విజయం సాధించడం చిన్న విషయం కాదు. ఎంపికైన 14,500 మంది అభ్యర్థుల్లో అరవింద్ ఒకరిగా నిలిచి తన ప్రతిభను చాటుకున్నాడు. జీఎస్టీ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగంతో




పాటు రైల్వే శాఖలో మరో మూడు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ, తాను జీఎస్టీ విభాగంలోనే సేవలు అందించాలని నిర్ణయించుకున్నాడు.భవిష్యత్తులో సివిల్స్ పరీక్ష రాసి ఐఏఎస్ అధికారిగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని అరవింద్ తెలిపాడు. ఆయన విజయం శంకరపట్నం మండలంతో పాటు మొత్తం కరీంనగర్ జిల్లాకు గర్వకారణంగా మారింది. ప్రస్తుతం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన అరవింద్‌ను ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, యువజన సంఘాల నాయకులు అభినందిస్తున్నారు. "అపజయాలను విజయానికి మెట్టులుగా మార్చుకుంటే లక్ష్యాన్ని తప్పక చేరుకోవచ్చు" అని భూమా అరవింద్ ముదిరాజ్ విజయగాథ మరోసారి నిరూపించింది.

# ధాన్యం కొనుగోలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ధాన్యం కొనుగోళ్లపై మంత్రులకే స్పష్టత లేదు.. గందరగోళ లెక్కలు చెప్తున్నారు..
- ప్రతిపైసా కేంద్రమే ఇస్తున్నా... కొనుగోళ్లలో మీకున్న ఇబ్బంది ఏంటి..?
- ప్రతి గింజను కొనుగోలు చేయాలి.. అకాల వర్షాలతో నష్టపోయిన పంట ఏ కండిషన్లో ఉన్న కొనుగోలు చేయాలి..
- మంత్రి పొన్నం ప్రభాకర్ భవిష్యవాణి చెప్తున్నారా...!? ఎరువుల కొత్త సృష్టిస్తే ఖబర్దార్

మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వ్యాఖ్యలు

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ రామచందర్ రావు విమర్శించారు. కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల ప్రశిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పంట కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు తో పాటు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలకు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్లను సరిగా కొనుగోలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. స్వయంగా తానే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకే "రైతు గోస బీజేపీ భరోసా" పేరుతో యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. అయినా కూడా ఇంకా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడంతో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం వద్ద పంట సేకరణ విషయంలో నిర్దిష్ట గణాంకాలు లేవని , మంత్రులే తల తోక లేని సమాధానాలు చెబుతున్నారని , వారి వద్ద ఉన్న లెక్కలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. పంట కొనుగోలు చేయకుండా రైతులను గోస పెట్టడం సరికాదన్నారు. అసలు ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివా? రాష్ట్రానివా? సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. "వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే చేస్తుందని ,



మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోందన్నారు. చేతకాని ప్రభుత్వం తో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని , కొనుగోళ్లలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో యుద్ధ ప్రాతిపదికన మిగిలి ఉన్న ధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ,. అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొనుగోలను వదిలేసి ఎరువుల గురించి ముందే మాట్లాడుతూ భవిష్యవాణి చెప్పున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. కొనుగోళ్లలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రేపు రాబోయే కాలానికి ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ఆలోచనతో అనవసర వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత లేకుండా అన్ని ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. రైతులకు యూరియాను సక్రమంగా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జన్మదిన వేడుకలు

**మెట్‌పల్లి నేషనలిస్ట్ వాయిస్(మే30)**


పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, మంథని శాసనసభ్యుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జెట్టి లింగం మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ప్రజాసేవలో ఆయన మరింతగా రాణించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి, సింగిల్ విండో డైరెక్టర్ గోరువంతుల ప్రవీణ్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు షేర్ రాజు, ఎండోమెంటల్ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆడెపు రమణ కంబ శంకర్,బొడ్ల ఆనంద్, కొట్టాల రవి,మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మే 30)**

ఘనంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రైసొద్దిన్, కౌన్సిలర్స్, నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మన జిల్లా అభివృద్ధికి పనుల కొరకు నిధులు మంజూరు చేయడం గొప్ప విషయమని ఆయనను మరువలేమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాసుల ప్రవీణ్, రెబ్బాస్ మహే,ష్ పందిరి రమేష్.అజయ్, బర్ల వంశీ.బర్ల సూరి, నజీమ్,పసి, కాసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యులు వేణుగోపాల్ కు ఘనా సన్మానం

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మే30)**

తెలంగాణ పంచాయతిరాజ్ ట్రిబ్యునల్ సభ్యునిగా భాస వేణుగోపాల్ యాదవ్ నియమితులైన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్, హైకోర్టు న్యాయవాది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో వేణుగోపాల్ ను సన్మానించి బోకెనూ అందజేశారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని,గత 20 సంవత్సరాల నుండి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరునిగా కొనసాగుతూ పలు రాజకీయ కార్యక్రమాలు చేపడుతూ, కాంగ్రెస్ పార్టీలో పార్టీ పదవులు పొంది ప్రస్తుతం ఇట్టి అవకాశం రావడం ముఖ్యమంత్రి చొరవేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు జట్టి లింగం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతుల వెంకటేష్,తూర్పు రాములు, సీనియర్ రిటైర్డ్ కార్యదర్శిలు కుందేళ్ళ మురళి,సుభాష్,మాజీ గ్రామ పంచాయతీ సభ్యులు పుప్పాల శంకర్,స్టేట్ లీగల్ సెల్ సభ్యులు ప్రముఖ న్యాయవాది అల్లాల సత్యనారాయణ, న్యాయవాది దినేష్ కీర్తి ,11వ వార్డు బీసీ నాయకులు ఏషాల రాజశేఖర్ రెడ్డి, ఖమ్మం నాగరాజు, వెంకటేష్,మైనార్టీ నాయకులు అఫ్రోజ్, రైతు నాయకులు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయ సంస్థకు రూ.2.00 కోట్ల గ్రంథాలయ సెస్ నిధుల విడుదలకు మున్సిపల్ కమిషనర్ హామీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 30**

ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వసూలు చేసిన గ్రంథాలయ సెస్ నిధులలో పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని విడుదల చేయాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా , కార్యదర్శి శ్రీమతి కె. కరుణ కుమారి, కార్యాలయ సిబ్బంది వి. అఖిల్, జె. భాస్కర్ రావులు ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలోని కేంద్ర, శాఖ మరియు గ్రామీణ గ్రంథాలయాల నిర్వహణకు గ్రంథాలయ సెస్ ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నందున పెండింగ్ నిధులను విడుదల చేయడం అత్యవసరమని వివరించారు. గ్రంథాలయాల నిర్వహణ, పాఠకులకు మెరుగైన సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధుల అవసరాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిపై సానుకూలంగా స్పందించిన ఖమ్మం మున్సిపల్ కమిషనర్, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న గ్రంథాలయ సెస్ నిధులలో రూ.2.00 కోట్లను త్వరలోనే జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం ఖాతాకు బదిలీ చేయనున్నట్లు హామీ ఇచ్చారు . మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన హామీ పట్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా హర్షం వ్యక్తం చేస్తూ, గ్రంథాలయాల అభివృద్ధికి సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# కరీంనగర్లో కమల దళానికి శిక్షణ


## దిశానిర్దేశనం చేసిన బిజెపి స్టేట్ చీఫ్ రామచందర్ రావు

- పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ "ఏకాత్మత మానవ వాదం " సిద్ధాంతమే బిజెపి బలం...
- ఎందరో కార్యకర్తల కఠోర శ్రమ , ప్రాణ త్యాగాల తో బిజెపి నిర్మితమైంది...
- పశ్చిమబెంగాల్ లో బిజెపి ది చారిత్రక విజయం......
- దేశవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. మూడు రాష్ట్రాలు మినహా దేశమంతా ఎన్డీఏ పాలనలోనే...
- వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా 12 ఏళ్లలో దేశం రూపురేఖల్ని ప్రధాని మోదీ మార్చేశారు..
- రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్...

కరీంనగర్ జిల్లా బిజెపి ప్రశిక్షణా తరగతుల ప్రారంభోత్సవంలో స్టేట్ చీఫ్ రామచందర్ రావు వ్యాఖ్యలు.

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**








పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ మహా అభియాన్ కరీంనగర్ జిల్లా శిక్షణ తరగతులు శనివారం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో అట్టహాసంగా.ప్రారంభమయ్యాయిశిక్షణ తరగతులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి ఆరంభించారు. శిక్షణ తరగతుల వేదిక ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గ్యాలరీ నీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , రాష్ట్ర , జిల్లా ముఖ్యనేతలతో కలిసి ప్రారంభించారు. శిక్షణా తరగతులను ఉద్దేశించి రామచంద్రరావు మాట్లాడుతూ ముఖ్యంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా గడ్డ నుంచి ఎంతోమంది కార్యకర్తలు నాయకులు భారతీయ జనతా పార్టీని నిలబెట్టడానికి కృషి చేశారని తెలిపారు. కరీంనగర్ బిజెపి శ్రేణులు పార్టీ కోసం చేస్తున్న పోరాట ప్రతిమ ఎంతో గొప్పదని , ఇక్కడి నాయకత్వ పటిమ కారణంగానే రాష్ట్రంలో ప్రప్రదమంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకోవడం శుభ పరిణామన్నారు.. ప్రధానంగా భారతీయ జనతా పార్టీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సూచించిన "ఏకాత్మ మానవ వాదం" సిద్ధాంతం ప్రాతిపదికన ఏర్పడిన రాజకీయ పార్టీ అని, సిద్ధాంతమే బిజెపి బలమన్నారు. దేశమే మొదటి ప్రాధాన్యం, తర్వాత పార్టీ, చివరన వ్యక్తిగతం అనే భావనతో బిజెపి కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం తత్వం నుండే అంత్యోదయ భావన ఉద్భవించిందన్నారు. సమాజంలో అందరికంటే వెనుకబడిన పేదవాడికి సంక్షేమం చేరినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ముఖ్య ఉద్దేశాన్ని సిద్ధాంత రూపంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ పార్టీకి అందించారన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని , భావజాలాన్ని ప్రజల్లోకి తీసుక వెళ్లడంలో ఎందరో కార్యకర్తల కఠోర శ్రమ ఉందని, ప్రాణాలు సైతం త్యాగం చేసి పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చారన్నారు. శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ప్రతి ఒక్క నాయకులు కార్యకర్త పార్టీ సిద్ధాంతాన్ని , భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రధానంగా పశ్చిమబెంగాల్ లో బిజెపి చరిత్ర సృష్టించిందన్నారు. బెంగాల్ ప్రజలు బిజెపికి చారిత్రక విజయాన్ని అందించారని , ఈ విజయం బెంగాల్ గడ్డపైన పురుడుబోసుకున్న జనసంఘ్ వ్యవస్థాపకులు శామా ప్రసాద్ ముఖర్జీకి ఇది నిజమైన ఘన నివాళులు అర్పిస్తుందన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పరిపాలన తీరు పట్ల ప్రజలు విసిగిపోయారని, దేశం దేశవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి మోదీ ప్రభంజనం కొనసాగుతుందని , మూడు రాష్ట్రాలు మినహా దేశమంతా ఎన్డీఏ పాలనే కొనసాగుతుందన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ , సబ్ కా విశ్వాస్ , సబ్ కా ప్రయాస్ నినాదంతో, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. 12 ఏళ్లలో దేశం రూపురేఖల్ని ప్రధాని మోదీ మార్చేశారని , నేడు భారత దేశం ప్రపంచంతో అన్ని విషయాలలో పోటీ పడుతూ వరల్డ్ లోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలపై ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం సరికాదన్నారు. యుద్ధ కారణంగా అన్ని దేశాల్లో ప్రపంచవ్యాప్తంగా 20 నుండి 80 శాతం ధరల పెరుగుదల ఉంటే , మూడు శాతం మాత్రమే భారత్లో ధరల పెంపుదల జరిగిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింట్లో వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ రంగం బాగుపడింది లేదని ఘాటుగా విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. ముఖ్యంగా హామీలు,6 గ్యారెంటీలకు మంగళం పాడిందన్నారు. పనిచేసిన వారికి ఒకటో తారీకు జీతాలు ఇవ్వడం పరిపాటి అయినప్పటికీ , దీనిపై క్యాబినెట్లో చర్చ చేసి మరి ఒకటో తారీకు జీతాలు ఇస్తామని ప్రకటించి గొప్పగా చెప్పుకోవడానికి కాంగ్రెస్కు సిగ్గుండాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఓ ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ పాలన ప్రజలందరికీ అర్థమైందని , ఆ రెండు పార్టీలకు తెలంగాణలో భవిష్యత్తు లేదని , ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. అనంతరం వివిధ కాలాంశాలపై బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యంగారు ప్రభాకర్ రెడ్డి , దేవకి వాసు దేవా రావు, అల్జాపూర్ శ్రీనివాస్ , బండారి శాంతి కుమార్ , రాణి రుద్రమలు మాట్లాడారు. శిక్షణా తరగతుల్లో బిజెపి నేతలు, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ , ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , ప్రశిక్షణ కమిటీ బాధ్యులు గుజ్జ శ్రీనివాస్, ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చింతం శ్రీనివాస్ , వివిధ విభాగాల ప్రముక్ లు, ప్రబంధక్ లతో పాటు ప్రజా ప్రతినిధులు, జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 30**

శనివారం ఖమ్మం పట్టణంలో జూబ్లీ క్లబ్ వారి ఆధ్వర్యంలో శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు ఉచిత మెడికల్ క్యాంపు ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు, మోత్కూరి నారాయణరావు ,డాక్టర్ ఏడుకొండలు , డాక్టర్ గార్లపాటి.వెంకటేశ్వర్లు ,డాక్టర్ కాశి విశ్వనాధ్ డాక్టర్ అల్తాఫ్ ,డాక్టర్ అనిమేష్ రెడ్డి ముదిరెడ్డి రెడ్డి , డాక్టర్ విష్ణు ప్రియ , మరియు శ్రీ రక్ష హాస్పిటల్ బృందం. కె జి హెచ్ హాస్పిటల్ బృందం రిహాబ్ బుద్ధ బృందం పాల్గొన్నారు, అందులో భాగంగా శ్రీరక్ష హాస్పిటల్ అధినేత. గోంగూర వెంకటేశ్వర్లు, జూబ్లీ క్లబ్ వారి బృందానికి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మరియు గోంగూర వెంకటేశ్వర్లుకి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# సినిమా ఛాన్స్ ఇస్తానన్నాడు రూ.23 లక్షలు కాజేశాడు

- ఫేస్‌బుక్ పరిచయం మహిళకు భారీ షాక్
- అకౌంట్ హ్యాక్ చేసి లగ్జరీ కారు కొనుగోలు చేసిన కేటుగాడు
- సైబర్ నేరగాళ్ల వలలో మణుగూరు మహిళ. పోలీసులకు ఫిర్యాదు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 30, పినపాక ప్రతినిధి.**

మణుగూరు:సోషల్ మీడియా పరిచయాలు ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో చెప్పడానికి మణుగూరులో వెలుగుచూసిన ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది. ఫేస్‌బుక్‌లో పరిచయమైన వ్యక్తిని గుడ్డిగా నమ్మిన ఓ మహిళ ఏకంగా రూ.23 లక్షలు కోల్పోయి లబోదిబోమంటోంది. సినిమా అవకాశాల పేరుతో నమ్మించి ఆమె బ్యాంక్ ఖాతాను హ్యాక్ చేసి సొమ్మంతా దోచుకున్న కేటుగాడి వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం మణుగూరుకు చెందిన ఓ మహిళకు ఫేస్‌బుక్ ద్వారా విశాఖపట్నంకు చెందిన ఎల్.వి. ప్రసాద్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తాను సినీ రంగంలో ప్రభావశీలినని, సినిమాల్లో మంచి అవకాశాలు కల్పిస్తానని నమ్మబలికాడు. క్రమంగా ఆమె విశ్వాసాన్ని సంపాదించిన అనంతరం సినిమా ఒప్పందాలు, ఇతర లాంఛనాల పేరుతో బ్యాంక్ ఖాతా వివరాలు సేకరించాడు. అకౌంట్ హ్యాక్ చేసి లగ్జరీ కారులో జల్సా,బ్యాంక్ వివరాలు చేతికి చిక్కిన తర్వాత నిందితుడు ఆమె ఖాతాను హ్యాక్ చేసి ఏకంగా రూ.23 లక్షలను కాజేశాడు. ఆ డబ్బుతో ఓ ఖరీదైన లగ్జరీ కారును కొనుగోలు చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఖాతాలోని డబ్బు మాయమైన విషయం తెలుసుకున్న బాధితురాలు ఒక్కసారిగా షాక్‌కు గురైంది. తాను మోసపోయానని గ్రహించి వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోషల్ మీడియాలో అపరిచితుల మాటలు నమ్మవద్దని, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మే 30**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ ఆఫీస్ పక్కన పి ఆర్ అతిథి గృహంలో శనివారం మెప్మా అద్వర్యంలో " ఉల్లాస్" (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) కార్యక్రమముపై నిరక్షరాస్య మహిళలకు మరియు వాలాంటిర్ లకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. శ్రీనివాసన్ పాల్గొని,మాట్లాడుతూ వాలంటీర్లుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు,అంగన్ వాడి, ఆశా కార్యకర్తలు మరియు ఇతరులు ఎవరైనా బోధించుటకు ముందుకు రావాలని తెలియజేయడమైనది. ప్రధానంగా చదవడం, రాయడం సులభతరమైన పద్ధతిలోనే పుస్తకాలు ఉండటం జరిగిందని, వారికీ అనుకూలమైన సమయంలోనే చదువు చెప్పగలరు అని వాలాంటిర్ లకు తెలియజేశారు. చండూరు మున్సిపల్ కమీషనర్ ఎల్ మల్లేశం మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చుటకు వాలంటీరీగా ముందుకు వచ్చిన వాలంటీర్లుకు అభినందనలు తెలుపుతూ ప్రధానంగా చదవడం, రాయడం నేర్పించాలని పేర్కొనటమైంది. "విద్యాదానం మహాదానం" అని ఇంకా ఎవరైనా ముందుకు వచ్చి ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ తెలియజేయడమైంది. ఈ యొక్క కార్యక్రమంలో డిఎంసి కే. శివాజీ,మెప్మా టిఎంసి ఎన్. సరిత వాలంటీర్లు మరియు మహిళలు పాల్గొనడం జరిగింది.









# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల అవస్థలు చూసి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మే 30**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ధాన్యము కొనుగోలు కేంద్రాల వద్ద అవస్థలు పడుతున్న రైతులకు అండగా ఉంటూ వెంటనే ధాన్యాన్ని పరిసర ప్రాంతాలలో గోదాముల వద్ద డంపింగ్ చేయాలని ఆదేశించడం జరిగింది. ధాన్యం ఎగుమతులు దిగుమతులు గాను తన సొంత ఖర్చులు 10 లక్షల 30 వేల రూపాయలు ఇవ్వనైనది.దీనితో వెంటనే స్పందించి యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ శేఖర్ రెడ్డి, తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ జుబేర్, జె పి ఓ వెంకన్న సంబంధిత అధికారులు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సమీపంలో ఉన్న బయో డీజిల్ కంపెనీ గోదాం,మరియు ప్రక్కన ఉన్న మరొక కంపెనీకి సంబంధించిన గోదాములను పరిశీలించి ధాన్యం నిల్వ చేయడానికి గోదాము ఉపయోగించుకోవాలని చిన్న చిన్న రిపేర్లను చేయించాలని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని భద్రత చర్యలు సక్రమంగా ఉండే విధంగా అధికారులు సూచనలు చేశారు.బయో డీజిల్ కంపెనీ జిఎం శ్రీనివాసరావు, అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,రాచకొండ రమేష్, కురిమిద్ద గోపాలు, బద్దుల యాదగిరి,చింతల సత్యనారాయణ,మెట్టు గిరి, బోయిన శ్రీను, దశరథ తదితరులు పాల్గొన్నారు.





# అశ్వాపురం మండలం VOA ల సమ్మె

## - పాల్గొన్న CPI మండలకార్యదర్శి అనంతనేని సురేష్

**(నేషనలిస్ట్ వాయిస్) మే 30, పినపాక ప్రతినిధి.**

22/05/26 నుండి ఖా ల సమస్యలపై సమ్మె చేస్తున్న అశ్వాపురం మండలం ఖా ల సమ్మె కార్యక్రమం కు మద్దతు ప్రకటించిన CPI పార్టీ అశ్వాపురం మండలం కార్యదర్శి అనంతనేని సురేష్ ఖా ల సమస్యలు న్యాయమైనవి అని ప్రభుత్వం స్పందించి ఖా ల న్యాయమైన సమస్యలు త్వరగా పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేసారు. 1) కనీస వేతనం 26000 ఇవ్వాలి 2) ఉద్యోగం భద్రత కల్పించాలి 3) అర్హత కలిగిన ఖా లకు జజ లుగా పదోన్నతి కల్పించాలి 4) ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి ఎ= పాలసీ అమలు చెయ్యాలి 5) ఖా లకు గాదీ సౌకర్యం కల్పించాలి.న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖా లకి పూర్తి స్థాయిలో మద్దతుగా పోరాటం చెయ్యడానికి కూడా CPI వెనకకి పోదు అని తెలియజేయడం జరిగినది.






# భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 30, పినపాక ప్రతినిధి.**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు నేడు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ ఈవో దామోదర్, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సీతా రామ చంద్రస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ తొలగింపు పై నిరసనగా 5 వ రోజు నిరసన వ్యక్తం చేసిన నాయకులు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 30, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: అశ్వాపురం మండల కేంద్రంలో గత అయిదు రోజుల క్రితం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ద రాత్రి పోలీస్ బలగాల నడుమ అధికారులు ఇష్టం వచ్చినట్లు విగ్రహాన్ని జేసీబీ తో లాక్కొని ఆర్ అండ్ బీ కార్యాలయం పక్కన చెత్తలో పడేసారు. దానికి నిరసనగా రోజు వారి కార్యక్రమంలో బాగంగా 5 వ రోజు బహుజన సంఘాల ఆధ్వర్యంలో చెత్తకుప్పలో పడేసిన విగ్రహం దగ్గర నిరసన తెలియజేసారు. అనంతరం నాయుకులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఎక్కడైతే తీశారో మళ్ళీ అదే స్థానంలో పెట్టే అంతవరకూ నిరంతరం ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# 56వ CITU ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిశీచిన హమాలీ వర్కర్లు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 30, పినపాక ప్రతినిధి.**

మండలంలో ని అశ్వాపురం గ్రామపంచాయతీ మరియు హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోజ×ుఖ జండాలు ఎగరేసి 56వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జ×ుఖజిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని సిఐటియు శ్రమ దోపిడి నశించాలని కార్మికులకు నష్టం చేసేకేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడులు రద్దు చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి స్కీమ్ వర్కర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. దోపిడి లేని సమాజాన్ని నిర్మించాలని కార్మిక హక్కుల కోసం దేశ ప్రజల ప్రయోజనాల కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించాలని దేశంలోనే ప్రభుత్వరంగ సంస్థలు కాపాడుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గద్దల శివకృష్ణ,నలగట్ల వెంకన్న చిలకా రామచంద్రయ్య కంగాల లక్ష్మి, మల్లేశ్వరి,కోటయ్య,ఉప్పలయ్య మరి కొంతమంది హమాలీలు గ్రామపంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.





# గ్యాస్ సిలిండర్ల బ్లాక్ దందాపై అనుమానాలు

- కేంద్ర నిబంధనలే ఆయుధంగా మారాయా...
- 45 రోజుల గడువు పూర్తి కాని బుకింగ్...
- 60 రోజులు పొదుపుగా వాడితే 'ఎర్రర్' సందేశం...
- కస్టమర్‌కు తెలియకుండానే సిలిండర్ డెలివరీ అయినట్లు నమోదు.డీలర్లపై తీవ్ర ఆరోపణలు...
- గ్యాస్ వినియోగదారుల ఆందోళన.విచారణకు డిమాండ్

**(నేషనలిస్ట్ వాయిస్) మే 30, పినపాక ప్రతినిధి.**




వంటగ్యాస్ సిలిండర్ల సరఫరాలో జరుగుతున్న అక్రమాలపై ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యాస్ బుకింగ్ నిబంధనలను కొందరు డీలర్లు తమకు అనుకూలంగా మార్చుకుని బ్లాక్ దందాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వినియోగదారులు సిలిండర్‌ను పొదుపుగా వాడి 45 రోజుల తర్వాత బుక్ చేసుకునేందుకు ప్రయత్నిస్తే "బుకింగ్ ఎర్రర్" అని సందేశం వస్తోందని బాధితులు చెబుతున్నారు. మరికొందరు 60 రోజులు పూర్తి చేసుకున్న తర్వాత బుకింగ్ చేసేందుకు ప్రయత్నిస్తే, అప్పటికే మరో సిలిండర్ తీసుకున్నట్లు సిస్టమ్‌లో నమోదు అయి ఉండటం గమనార్హం.దీనిపై గ్యాస్ ఏజెన్సీని సంప్రదించిన వినియోగదారులకు "సబ్సిడీ కోసం కన్ఫర్మేషన్ కాల్ చేసి ఓటీపీ తీసుకున్నాం" అంటూ సమాధానం ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే చాలామంది వినియోగదారులు తాము ఎలాంటి ఓటీపీ చెప్పలేదని, సిలిండర్ కూడా తీసుకోలేదని చెబుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, కొందరు డీలర్లు కస్టమర్ల వివరాలు ఉపయోగించి సిలిండర్లను ఇతరులకు విక్రయిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ అవకతవక కాదని, సైబర్ నేరాలను తలపించే స్థాయిలో వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. గ్యాస్ సిలిండర్ అందక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ, గిరిజన ప్రాంతాల మహిళల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వంటగ్యాస్ అందుబాటులో లేకపోవడంతో కొందరు మహిళలు అడవుల్లో పుల్లలు ఏరుకుని పొయ్యిలపై వంట చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.పాలకుర్తి కేంద్రంగా వెలుగులోకి వస్తున్న ఈ వ్యవహారంపై కేంద్ర పెట్రోలియం శాఖ, ఆయిల్ కంపెనీలు, జిల్లా యంత్రాంగం వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్యాస్ సబ్సిడీ, బుకింగ్, డెలివరీ వ్యవస్థలపై సమగ్ర ఆడిట్ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "ప్రజలకు చేరాల్సిన గ్యాస్ సిలిండర్లు ఎవరి చేతుల్లోకి వెళు తున్నాయి? బుకింగ్ ఎర్రర్ల వెనుక అసలు కథ ఏమిటి?" అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మే30)**

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త, అభిమాని సభ్యత్వం పొందేలా కృషి చేయాలని జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.ఈ మేరకు మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ లోక బాపు రెడ్డి,జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ, గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు.ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని సూచించారు.అలాగే పార్టీ బలోపేతం,రానున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణ, కార్యకర్తల పాత్ర, సంస్థాగత నిర్మాణం బలోపేతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువత, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యత్వం పొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి కష్టాన్ని గుర్తిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని నాయకులకు



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచ్లు,ఉప సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 1న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

## - డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 30 మే (నేషనలిస్ట్ వాయిస్ )**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.జూన్ 1న ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నారని, పర్యటనలో భాగంగా ముందుగా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో కొలాం ఆదివాసీల కోసం ప్రభుత్వం నిర్మించిన 28 ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. ఈ సభా వేదికపై నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత మంజూరును ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని సుగుణక్క వెల్లడించారు. పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం చారిత్రాత్మకమైందని పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు సభకు హాజరుకానున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే వేదికగా ఈ సభ నిలుస్తుందన్నారు. సభ ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని, జిల్లా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆత్రం సుగుణక్క కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గం ఇంచార్జి శ్యామ్ నాయక్,గ్రంధాలయ చైర్మన్ కామ్ డే అనిల్ కుమార్,ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రావ్, తరఖ్, ప్రధాన కార్యదర్శి గాదెవేణి మల్లేష్,సెక్రటరీ నాంపల్లి శంకర్,డైరెక్టర్ జక్కన్న,ఆసిఫాబాద్ టౌన్ ప్రెసిడెంట్ రఫిక్, వాంకిడి ఉప సర్పంచ్ ముండే దీపక్,డీసీసీ మెంబర్ ఆత్రం భీమ్ రావ్, రాపర్తి మురళి,మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, సర్పంచ్ రాథోడ్ సురేష్,మాజీ ఆత్మ చైర్మన్ కృష్ణమూర్తి, వార్డు సభ్యుడు జావీద్,యూత్ కాంగ్రెస్ ఎలగల సాయి, కమలనాథ్ రెడ్డి ,మాజీ సర్పంచ్ పెద్దింటి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుజాయిత్ ఖాన్,చునర్కర్ వాసుదేవ్, వేల్పుల సురేష్,చాపిడి సురేష్, ఆత్రం తిరుపతి, రమేష్,తదితరులు పాల్గొన్నారు.







# గూడెం గ్రామ ప్రజలకు తప్పని నీటి కష్టాలు

## చెలిమలలో నీటిని తోడుకొని వెళ్తున్న ప్రజలు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 30,**

అశ్వాపురం మండల పరిధిలోని మనుబోతుల గూడెం,ఈ గ్రామపంచాయతీ,కొండలు గుట్టలలో వాగులు, వంకలు, నడుమ ఉంటున్న, మనుబోతులగూడెం, వేములూరు గ్రామాలు,ఇవి మండల కేంద్రానికి సుమారుగా,28 కిలోమీటర్ల దూరంలో ఉన్నవి,ఈ గ్రామాలు కనీసం అభివృద్ధి కూడా నోచుకోలేని దట్టమైన అడవి ప్రాంతాలు,ఈ పంచాయతీలో సుమారు 300 కుటుంబాలు వ్యవసాయం, సాగు చేసుకుంటూ, జీవనం కొనసాగిస్తున్నారు, ఈ గ్రామపంచాయతీకి, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెళ్లాలన్న, సరైన రోడ్డు సౌకర్యాలు లేక,తీవ్ర ఇబ్బందులు పడుకుంటూ, అ గ్రామానికి, చేరుకోవాలి, మరియు, అక్కడి గ్రామాలలోని స్థానిక ప్రజలు, అవసరాల నిమిత్తం కొరకు నిత్యవసర సరుకులు, కొనుగోలు చేసుకోవాలన్న, మణుగూరు, వైపు వెళ్ళాలి, లేదా, అశ్వాపురం వైపు రావాలన్న తీవ్ర ఇబ్బందులు,పడుతుంటారు, శనివారం నాడు,అక్కడి గ్రామాల ను సందర్శించిన విలేకరుల బృందం, ఈ సందర్భంగా, మనుబోతుల గూడెం, వేములూరు గ్రామాల ప్రజలు, వార్డ్ మెంబర్లు, స్థానిక సర్పంచ్, పోడియం పవన్, విలేకరులతో, మాట్లాడుతూ,మా గ్రామ ల, అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రంగాల్లో వసతులు, కల్పించాలని, ఆర్ అండ్ బి, రోడ్డు, బ్రిడ్జిలు, మరియు, మంచినీళ్ల బోర్లు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అన్ని రంగాలలో అభివృద్ధి అవకాశాలు కల్పించాలని, వారు కోరుతూ, గ్రామంలోని ప్రజలకు, త్రాగటానికి, సరైన త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సంబంధించిన ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు, స్పందించి కనీసం, చేతిపంపు బోర్లు, మంజూరు చేయాలని. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, మరియు ప్రభుత్వ అధికారులు, మా గ్రామాలను కనికరించండి మహాప్రబో అని వారు వేడుకుంటున్నారు. ప్రభుత్వం ఇకనైనా, మను బోతుల గూడెం, గ్రామపంచాయతీ, పై చొరవ చూపించాలని, గ్రామంలోని ప్రజలు కోరారు. అదేవిధంగా, మల్లయ్య గుంపు,(పిచికలపాడు) గ్రామంలో,సుమారు,నివాసముంటున్నటువంటి, 50 గిరిజన కుటుంబాలు, స్థానికంగా ఉన్న ప్రజల కు నీటి సౌకర్యం లేక, ఈ వేసవికాలంలో తీవ్ర ఇబ్బందులు,ఎదుర్కోవాల్సి వస్తుందని, వారు ఆవేదన చెందారు. గ్రామంలో ఎన్నో ఏళ్ల తరబడి నుండి వారు నివాసం ఉంటున్నారు,వారికి,పెంపుడు,కోళ్లు,ఆవులు,మేకలు,పశు వులు, కలిగి ఉన్నాయి. గ్రామ ప్రజలు పోడు భూములు సాగు చేసుకుంటూ జీవనం, కొనసాగిస్తున్నారు. మిషన్ భగీరథ నీళ్లు పైప్ లైన్ ల ద్వారా గుట్ట బోడుల, మీదనండి మిషన్ భగీరథ నీళ్లు సరపరా లేక, సరైన నీటి, సౌకర్యం లేక, ప్రజలు,తీవ్ర ఇబ్బందులు పడుతూ, కొండలలో, గుట్టలలో ఉన్నటువంటి, వాగులలో, చెలిమలు, ఏర్పాటు చేసుకొని, చెలిమల, ద్వారా, నీళ్లు తోడుకొని, సుమారు 2 కిలోమీటర్ల దూరం,లో, వాళ్లు నివాసం ఉంటున్న, ఇండ్ల వద్దకు, బిందెలలో బకెట్లతో,తపాలాలతో, నీళ్ళు, మూసుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, అక్కడి ప్రజలు, విలేకరులకు, తెలిపారు, ఈ సందర్భంగా, సర్పంచ్ పోడియం పవన్, విలేకరులకు తెలియపరుస్తూ, అనేక సందర్భాలలో,ఎమ్మెల్యే దృష్టికి, ప్రభుత్వాధికారుల దృష్టికి,తీసుకువెళ్లానని, పంచాయతీ సమస్యలను పరిష్కరించే విధంగా,ఎమ్మెల్యే పాయం,చొరవ తీసుకోవాలని సర్పంచ్ పవన్ కోరారు. మనుబోతుల గూడెం నుండి వేములూరు గ్రామం మీదుగా, ఎలకలగూడెం గ్రామపంచాయతీ వరకు, ఆర్





అండ్ బి రోడ్డు సౌకర్యం కల్పించాలని, మరియు వేములూరు గ్రామ సమీపంలో ఉన్నటువంటి లోతు వాగు వద్ద, బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, వర్షాకాలం వచ్చిందంటే, వాగులు పొంగి, ఉధృతంగా, ప్రవహిస్తున్నప్పుడు, వాగులు దాటలేని పరిస్థితి ఉందని, అదేవిధంగా, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, ఎక్కువగా, వ్యాపించి, జ్వరాల, బారిన, పడి, హాస్పటల్ కి వెళ్లాలంటే,రోడ్డు సౌకర్యం లేక, అంబులెన్స్ రాలేక, ద్విచక్ర వాహనాల పై వెళ్లే పరిస్థితి కూడా లేదని, గ్రామాలలోని ప్రజలు వ్యవసాయ,పనులు,చేసుకునేటప్పుడు, ఏదైనా విష పురుగులు కరిస్తే పాముకాటుకు గాని తేలు కుట్టిన, హుటాహుటిన, దూర ప్రాంతాల్లో ఉన్న హాస్పిటల్ కి వెళ్లాలన్న, అక్కడి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని హాస్పిటల్ కి వెళ్లాలంటే సుమారు 28, కిలోమీటర్ల, దూరంలో ఉన్న, మణుగూరు, అశ్వాపురం, భద్రాచలం పట్టణ ప్రాంతాలకు, వెళ్లాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు.తక్షణమే, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి, మనుబోతుల గూడెం గ్రామానికి, అన్ని రంగాల్లో అభివృద్ధికి సహకరించాలని, సర్పంచ్, పవన్ కోరారు,

# రైస్ మిల్లర్ల దోపిడీకి వత్తాసు పలుకుతున్న అధికార యంత్రాంగం

### తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్, కోరుట్ల**



రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోళ్ల తూకంలో తప్పు, తాలు పేరుతో తరుగును తీస్తూ రైతులను నిట్టనిలువునా దోపిడీకి గురి చేస్తూ రైతులను మోసం చేస్తున్న రైస్ మిలర్లపై అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలను తీసుకోకుండా వత్తాసు పలుకుతోందనీ తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు తీయడం దారుణమనీ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైస్ మిలర్లతో కుమ్మక్కై అన్నదాతలను ఇష్టనుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని ప్రగల్భాలు పలుకుతున్న అధికార యంత్రాంగం కేవలం ప్రకటనలకే పరిమితమవుతూ చేతల్లో రైస్ మిలర్ల దోపిడిని ఏమాత్రం అడ్డుకోకుండా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించకుండా నిమ్మకు నిరీత్తినట్లుగా వ్యవహారిస్తూ రైతుల కష్టాలను, నష్టాలను పట్టించుకోకుండా రైస్ మిలర్ల దోపిడీకి వత్తాసు పలకడం విచారకరమని,వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండడముతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, సకాలంలో గన్ని సంచులను, హమాలీలను, లారీలను సమకూర్చడములో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. అకాల వర్షాలతో తడిసిన వరి దాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో క్వింటాలుకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిలర్లపై చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరా సంబంధాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొని రైతులకు తగు న్యాయం చేయాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కోరారు.

# పంట వ్యర్థాలను కాల్చొద్దు

### - భూమి ఆరోగ్యం కాపాడదాం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయదారులందరికి విజ్ఞప్తి చేస్తూ మండల వ్యవసాయ అధికారిసందీప్ తెలియజేస్తూ.. హరిత విప్లవము వ్యవసాయ రంగం నందు వచ్చిన తర్వాత మూస పద్ధతిలో వ్యవసాయ పద్ధతులను విడనాడి, యాంత్రికరణ, సస్యరక్షణ పద్ధతులు అవలంబించుచున్నారు. భూమియందు ఆరోగ్యకరమైన పంటలో ఉత్పత్తి రావాలంటే సేంద్రీయ కర్బనము 1.5%నుండి 2.0%వరకు ఉండాలి. 0.5%కంటే తక్కువగా ఉంటే భూమి సారవంతం కోల్పోవును. ఈ మధ్యకాలంలో వ్యవసాయము సాగు పంట వ్యర్థాలు కాల్చడం వలన నేలలోని సేంద్రియ కార్బనముతోపాటు, నత్రజని, బాస్వరం, పోటాషం తో పాటు సూక్ష్మ పోషకాలు నశించి భూమి ఎడారిగా మారుతుంది. నివారణ :రోటీ వేటర్, ప్రేడర్ లాంటి యంత్రల సహాయం తో వ్యర్థాలను కలిమదున్నాలి లేదా వ్యర్థ డీకంపోజర్ వాడితే వ్యర్థాలు ఎరువుగా మారి మొక్కలకు పోషకాలు అందించును. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం జారీ చేసిన జీవో 27 ప్రకారం అవశేషాలను బహిరంగంగా కాల్చడము నిషేధం. నేషనలిస్ట్ వాయిస్ టౌన్ రిపోర్టార్ యాడ మారుతీ



# 27వ వార్డు కౌన్సిలర్ అకాల మృతి పట్ల నివాళులు అర్పించిన మున్సిపల్ పాలక వర్గం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 30**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 27వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మ తేదీ 29 5 2026 రోజున స్వర్గస్తులైనందున మున్సిపల్ చైర్ పర్సన్ జిదం కళా చక్రపాణి - మున్సిపల్ సిబ్బంది కో ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ కమిషనర్ ఇతర మున్సిపల్ సిబ్బందితో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించి రెండు నిముషాలు మౌనం పాటించారు. తదుపరి సమావేశానికి మున్సిపల్ చేర్మెన్ మరియు కౌన్సిల్ సభ్యులు అందరు సాధారణ సమావేశం వాయిదా వేయడం జరిగింది.




# ఊరూరా వాడవాడల తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని కొనరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన అధినేత శ్రీమతి కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు ఊరూరా వాడవాడల జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా కొనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు నూనె మల్లేష్ యాదవ్ మండల ఇన్చార్జి కూలేరు వినయ్ ఆధ్వర్యంలో జండా గద్దె భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెండా పండుగ జిల్లా ఇంచార్జ్ అబ్దుల్ మజీద్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ధ సతీష్ కుమార్ హాజరై తెలంగాణ రక్షణ సేన నాయకులు కార్యకర్తలతో కలిసి జెండా గద్దె నిర్మాణంలో భాగంగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు తోట కనకయ్య, మనోజ్, లక్ష్మణ్, కదిరే భాస్కర్ గౌడ్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, బాయికాడి ఆంజనేయులు, సయ్యద్ జావిద్, బిక్షపతి, సతీష్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.




# ఒకవైపు పౌర హక్కుల దినోత్సవం... మరోవైపు దళిత మహిళలకు రేణుక ఎల్లమ్మ గుడిలోనికి ప్రవేశం నిరాకరణ

**పెద్దపల్లి జిల్లా: 30 మే 2026 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చిన్నరాత్‌పల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్య అధికారి శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి డి. తిరుపతి, గ్రామ సర్పంచ్ ఒల్లాల శ్రీనివాస్, మండల గిర్దావర్ వినోద్ కుమార్, గ్రామ పాలన అధికారి స్వాతి తదితరులు పాల్గొని రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు, అంటరానితనం నిర్మూలన, సామాజిక న్యాయం, పౌర హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు.అయితే ఇదే మండలంలోని పెగడపల్లి గ్రామంలో పూర్తిగా భిన్నమైన పరిస్థితి నెలకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామంలోని రేణుక ఎల్లమ్మ గుడిలో దళిత ఎస్సీ మాదిగ జాతికి చెందిన మహిళలను గుడిలోనికి అనుమతించకుండా తలుపులు మూసివేసినట్లు బాధితులు వాపోతున్నారు.గ్రామ దేవతకు బోనాలు సమర్పించేందుకు వచ్చిన మహిళలు రాత్రంతా బోనాలు ఎత్తుకొని గుడి వెలుపలే నిరీక్షించాల్సి వచ్చిందని, తెల్లవారుజాము వరకు గుడిలోనికి ప్రవేశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగం సమాన హక్కులు కల్పించినప్పటికీ కుల వివక్ష ఇంకా కొనసాగుతుండడం బాధాకరమని పేర్కొంటున్నారు.ఒకవైపు అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం గురించి అవగాహన కల్పిస్తుండగా, మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో దళిత మహిళలు దేవాలయ ప్రవేశం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఉండటం పట్ల సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సమాన గౌరవం, సమాన హక్కులు లభించేలా చర్యలు తీసుకోవాలని, పెగడపల్లి గ్రామంలో జరిగిన ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.




# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లలో పరిశీలన**

**వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 30**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో శనివారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐ ఎం యూ, ఐసీయూ, ఎస్ఎన్ సీయూ, మెటర్నిటీ వార్డుల్లో పరిశీలించి.. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు.

రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.

### వైద్య సేవలు ఎలా ఉన్నాయి?

ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆరా తీశారు. చిన్నారితో ఉన్న మహిళతో మాట్లాడారు. ఆసుపత్రికి ఎప్పుడు వచ్చారు? పాప ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు.

### ఉన్నత విద్యను అభ్యసించాలి

ఐఎంయూ వార్డులో చికిత్స పొందుతున్న బాలుడు, బాలికతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



మాట్లాడారు. ఏ అనారోగ్య సమస్యతో వచ్చారో.. ఆరా తీసి.. ఎక్కడి వరకు చదువుకున్నారు అడిగి తెలుసుకున్నారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఐటీఐలో స్వయం ఉపాధి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారు పూర్తి వివరాలతో వెళ్లి కలవాలని తెలిపారు. కోర్సుల్లో ఉచిత విద్య ఉంటుందని, మంచి ఉపాధి దొరుకుతుందని పేర్కొన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పరిశీలనలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైద్యులు సంతోష్, సుమన్ మోహన్ రావు, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలు

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మే30)**

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలను కోమిరెడ్డి లింగారెడ్డి అధ్వర్యంలో కేక్ కోసి మిఠాయిల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల స్వర్గీయ శ్రీపాదరావు స్ఫూర్తితో రాజకీయాల్లో తనదైన శైలిలో స్థానం సంపాదించుకొని తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల ఆశీస్సుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకులు శ్రీధర్ బాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు అల్లాల సత్యనారాయణ,పట్టణ వైశ్య సంఘం ప్రతినిధి కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతుల వెంకటేష,ప్రముఖ తూర్పు రాములు, న్యాయవాది కీర్తి దినేష్, సీనియర్ రిటైర్డ్ కార్యదర్శులు కుందేళ్ళ మురళి, సుభాష్, పుప్పాల శంకర్,బద్దం అంజిరెడ్డి, 11వ వార్డు బిసి నాయకులు ఏషాల రాజశేఖర్ రెడ్డి, చింతలపేట మల్లేశం, మైనార్టీ సీనియర్ నాయకులు అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



# నిఘా నీడలో ముస్తాబద్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలు

101 సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రతకు మరింత భరోసా.

నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం.

ఒక సీసీ కెమెరాల 100 మంది పోలీసులతో సమానం.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందగా ముందుకు రావాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 30**

ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 101 సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమనికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాలను అరికట్టడంతో పాటు నేరాలకు పాల్పడిన నిందితులను త్వరితగతిన గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ ముందంజలో సాగుతోందని తెలిపారు. సీసీ కెమెరాలు, డిజిటల్ నిఘా వ్యవస్థలు,ఆధునిక దర్యాప్తు పద్ధతుల ద్వారా నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతోందన్నారు. ప్రజలు, వ్యాపారస్థులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని,తద్వారా




పట్టణాల్లో , గ్రామాల్లో సంచరించే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, నేరాలకు పాల్పడిన వ్యక్తులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయన్నారు. ముస్తాబద్ మండలం తో పాటుగా గ్రామాల్లో స్వచ్ఛందగా ముందుకు వచ్చి 101 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన ధాతలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ గణేష్ , ప్రజాప్రతినిధులు , సన్ రైస్ సీసీ కెమెరాల కంపెనీ సభ్యులు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# టాటా ట్రాలీ ద్విచక్రవాహనం ఢీ

## - ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 30.**

బయ్యారం మండలం కోటగడ్డ చెరువు మార్గంలో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కోటగడ్డ నుండి చెరువు ముందు కొత్తగూడెం వెళుతున్న టాటా ట్రాలీ వాహనం కోటగడ్డకు వస్తున్న బైకు ఢీ కొట్టాయి. ఈ సంఘటనలో పట్టాభి సాంబయ్య(62) కు ఎడమ కాలు ఫ్రాక్చర్ కాగా,పులిపాటి మోహన్ రావు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108 కు కాల్ చేయగా బయ్యారం అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీను మరియు పైలెట్ అశోక్ వెంటనే ఆ ప్రదేశానికి చేరుకొని గాయపడిన వ్యక్తికి ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. కాగా గాయపడ్డ ఇద్దరు వ్యక్తులు కోటగడ్డకు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.





# రైతు గుండెల్లో తుమ్మల

## మొక్కజొన్న కొనుగోళ్లతో నెరవేరిన నమ్మకం

**వెంకటాయపాలెం సొసైటీ పరిధిలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న కొనుగోలు**

**రెండున్నర లక్షల బస్తాలను గోదాములకు తరలించిన అధికారులు**

**చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ హామీ అమలు**

**రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్న కొనుగోలు నగదు**

**తుమ్మల నాగేశ్వరరావుకు రైతుల ప్రత్యేక కృతజ్ఞతలు**

**అల్లిపురంలో బాణసంచా, స్వీట్ల పంపిణీతో సంబరాలు**

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే**

మొక్కజొన్న రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసింది. రైతులు పండించిన ధాన్యం నిల్వల్లోనే ఉండిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రకటించిన హామీని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ ప్రక్రియలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. అధికార యంత్రాంగాన్ని నిరంతరం అప్రమత్తం చేస్తూ కొనుగోళ్లు సజావుగా జరిగేలా పర్యవేక్షించారు. రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ భరోసా కల్పించారు. దీంతో రైతుల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగింది.

### రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

వెంకటాయపాలెం సొసైటీ పరిధిలో సుమారు రెండున్నర లక్షల బస్తాల మొక్కజొన్నను కొనుగోలు చేశారు. ఈ ధాన్యాన్ని గోదాములకు తరలించేందుకు దాదాపు 300 లారీలు, ట్రాక్టర్లను వినియోగించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వేగంగా తరలింపు చేపట్టారు. రైతులు తమ పంటను విక్రయించేందుకు రోజులు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా చూశారు. ఈ చర్యలతో రైతుల్లో సంతృప్తి వ్యక్తమైంది. వ్యవసాయ శాఖ సమన్వయంతో కొనుగోళ్లు విజయవంతంగా పూర్తయ్యాయి.

### ఖాతాల్లోకి నేరుగా నగదు

కొనుగోలు చేసిన మొక్కజొన్నకు సంబంధించిన చెల్లింపులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ కొనసాగుతోంది. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకున్నారు. పారదర్శకంగా నిధులు అందే విధంగా వ్యవస్థను అమలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన ప్రతి బస్తాకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర చెల్లించనుంది. దీంతో రైతులకు ఆర్థిక భరోసా లభించనుంది. చెల్లింపుల విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నిర్ణయం రైతు కుటుంబాలకు ఊరటనిచ్చింది.

### అల్లిపురంలో ఆనందోత్సవం

మొక్కజొన్న కొనుగోళ్లు విజయవంతంగా పూర్తికావడంతో అల్లిపురం గ్రామంలో రైతులు సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో స్వీట్లు పంచుతూ వేడుకలను జరుపుకున్నారు. ప్రభుత్వం





రైతుల పక్షాన నిలిచిందని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సేవలను గుర్తిస్తూ పాలాభిషేకం నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

### తుమ్మలపై రైతుల ప్రశంసల జల్లు

ఈ కార్యక్రమంలో వెంకటాయపాలెం సొసైటీ అధ్యక్షుడు రావూరి సైదుబాబు, కార్యదర్శి తిరుపతిరావు పాల్గొన్నారు. రైతుల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రావూరి నాగరాజు, గుండె ఆదినారాయణ, పులిమల్ల నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. మాదినేని సతీష్, పత్తిపాటి శ్రీను, సంక్రాంతి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. దమ్మాలపాటి సైదులు, రావూరి వీరయ్య, రావూరి చిన్నరామయ్య కూడా సంబరాల్లో భాగమయ్యారు. రైతుల సంక్షేమం కోసం తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా రైతులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడమే నరేంద్ర మోడీ ప్రధాన ధ్యేయం

## - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

## జిల్లా నేత గౌని పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 30.**

జూలూరుపాడు వ్యవసాయ రంగాన్ని మొత్తం కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసమే నూతన చట్టాలను తీసుకొస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు జూలూరుపాడు మండల మహాసభ వీరభద్రపురంలో కామ్రేడ్ కల్తీ రామన్న అధ్యక్షతన అధ్యక్షతన జరిగింది. ఈ మహా సభకు ముఖ్య వక్తగా గౌని నాగేశ్వరావు పాల్గొని ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో నరేంద్ర మోడీ వచ్చినాక వ్యవసాయ రంగాన్ని ప్రధాన టార్గెట్ చేస్తూ నిర్వీర్యం చేస్తున్నాడని వ్యవసాయ రంగాన్ని మొత్తం కూడా దాని మీద ఉన్నటువంటి హక్కుల్ని మొత్తం కూడా కార్పొరేట్ శక్తులకి అవకాశాలు కల్పిస్తున్నాడని ఆయన అన్నారు. ఈరోజు భారతదేశంలో మనం పండించే పంటలు ఉదాహరణకు పత్తి ఎంత పండించాలా, ఏఏ పంటలు వేయాలి,ఏ ఏ పంటలు పండించాలి అనేది కూడా నరేంద్ర మోడీ అమెరికా చెప్పినట్టుగా మనపై రుద్దుతున్నాడని వారు అన్నారు. దేశంలో రైతులు గతంలో దేశంలో రైతులు ఇప్పటికే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఇప్పటికే రైతులు పండించిన పంటలు మొత్తం కూడా తడిసి మార్కెట్లో నిలువ చేసుకొని అమ్ముడుపోక బయట దళారీలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి గవర్నమెంట్ ఏ కల్పిస్తుందని కొనుగోలు కేంద్రాలు లేవని, గిట్టుబాటు ధర లేదని, కొనే నాధుడే లేకుండా దళారీలను పెంచి పోషిస్తున్నారని వారు అన్నారు. తక్షణమే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ మహాసభకు ముందుగా జెండా ఆవిష్కరణ కల్తి రామన్న, చేయగా,అమరవీరుల సంతాప తీర్మానం కామ్రేడ్ వల్లోజు రమేష్,కార్యదర్శి నివేదికను కామ్రేడ్ బి గోపి ప్రవేశ ప్రవేశపెట్టారు. ఐకమ్స్ జిల్లా నాయకులు కామ్రేడ్ వల్లోజు రమేష్ మాట్లాడుతూ జూన్ 2న బూర్గంపాడు మండలం సారపాక లో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు. రైతు కూలీలు ఈ మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోఐకమ్స్ నాయకులు కల్తీ నరసింహారావు, కల్తీ రామన్న, ఐఎఫ్టియు నాయకులు కూరాకుల నరసింహారావు,లిక్కి నరేష్, కల్తీ సురేష్ కల్తి లక్ష్మయ్య, జాతర నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి..

## విచారణకు ఆదేశించిన సూపరింటెండెంట్

**హుజూరాబాద్ మే 30 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో శనివారం తెల్లవారుజామున ఒక నవజాత శిశువు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. రాత్రి వరకు ఆరోగ్యంగా ఉన్న పసికందు ఉదయానికి మరణించడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆసుపత్రి వర్గాలు బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన రమ్య అనే గర్భిణి ప్రసవం కోసం హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో చేరారు. శుక్రవారం రాత్రి వైద్యులు ఆమెకు సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించగా, ఆమె ఒక మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ ఇద్దరూ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని, ఎలాంటి ఇబ్బందులు లేవని వైద్యులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అయితే, శనివారం ఉదయం నిద్ర లేచి చూసేసరికి బాలుడిలో ఎలాంటి కదలికలు లేకపోవడాన్ని గమనించిన తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనతో వెంటనే అక్కడి వైద్య సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకుని వెంటనే అక్కడికి చేరుకున్న వైద్యులు శిశువును పరీక్షించి, అప్పటికే బాబు మృతి చెందినట్లు ధృవీకరించారు. రాత్రి వరకు కళ్లముందే క్షేమంగా ఉన్న పసికందు ఉదయానికి ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రుల ఆక్రందనలు మిన్నంటాయి. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందా అనే కోణంలో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణరెడ్డి స్పందిస్తూ, ప్రసవం సజావుగానే సాగిందని, పుట్టినప్పుడు శిశువు పూర్తి ఆరోగ్యంగానే ఉన్నాడని తెలిపారు. ఉదయం బాలుడు మృతి చెందడానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొన్నారు. ఈ విషాద ఘటన పై పూర్తి స్థాయి అంతర్గత విచారణకు ఆదేశించామని, వార్డులోని సీసీటీవీ ఫుటేజీలను నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. అసలు ఏం జరిగిందనే కోణంలో వైద్య సిబ్బందితో నిష్పాక్షికంగా విచారణ జరుపుతున్నామని డాక్టర్ నారాయణరెడ్డి స్పష్టం చేశారు.



# మార్కండేయ కాలనీలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

## - సీఐ రంజిత్ రావు - ఎస్సై చంద్రకుమార్

**సుల్తానాబాద్ మే-30 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, నేరాల నివారణపై అవగాహన కల్పించడం ప్రజా భద్రతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రావు ఎస్సై చంద్రకుమార్ లు హాజరై,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, మహిళల భద్రత, యువతలో పెరుగుతున్న చెడు అలవాట్లు ఇతర శాంతిభద్రతల సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించగా, సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న ఆరు నాలుగు చక్రాల వాహనాలు, పద్నాలుగు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ ఇతర అవసరమైన పత్రాలను వెంట తీసుకెళ్లాలని సూచించారు.ప్రజలు పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు మంచి స్పందన వ్యక్తం చేశారు. పోలీసు అధికారులు ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐ రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్, అదనపు ఎస్ఐ అశోక్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..







# తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదు

## - విశ్లేషకులు బి.సురేష్ TUF (వారాహి)

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 30**

తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదు. కొందరి బానిస మనస్తత్వం చూస్తుంటే దుఃఖం కలుగుతుంది. రాష్ట్రం విడిపోయిన ఇలా అహంకారపు మాటలు, అవమానకర వ్యాఖ్యలు చేయటం అత్యంత దుర్మార్గం, దుర్లభం. నేను ఈ ఆర్టికల్ రాయటానికి ముఖ్య కారకులు అయిన గురువు డా "సుంకిరెడ్డి నారాయణ రెడ్డికి పాదాభివందనాలు. గురువు గారు రాసిన తెలంగాణ చరిత్ర ఎంతో ఉపయుక్తం అయింది అని సగర్వంగా తెలియచేస్తున్నాను.

**కొన్ని దృఢమైన చరిత్రాత్మక ఆధారాలు**

**"ఆంధ్రకాః కృష్ణాగోదావర్యోః మధ్యే విద్యమానో దేశః"**

అని వ్యాసుడు మహాభారతంలో చెప్పినాడు. సభాపర్వంలో సహదేవుని దిగ్విజయ యాత్రా సందర్భంలో చెప్పిన మాట ఇది. అంటే సంస్కృత మహాభారత కాలంనాటికి కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాలను మినహాయిస్తే నేటి తెలంగాణే ఆనాడు ఆంధ్రదేశంగా పిలవబడిందని, అప్పటికి కృష్ణానదికి దక్షిణంగా ఉన్న కోస్తాంధ్ర రాయలసీమలు, ఉత్తరాంధ్రలు ఆంధ్రదేశంగా పిలువబడలేదని అర్థమవుతున్నది. అస్సక జాతక కథ అస్సక రాజధానిగా పోతలి (బోధన్)ని పేర్కొన్నది. చుళ్ళ కళింగ జాతక కథ అస్సకులు కళింగులను జయించినట్లు పేర్కొన్నది. ఇది బహుశ పెద్ద రాజ్య స్థాపనకు దారితీసింది". క్రీ.పూ.6, 5 శతాబ్దాల విదేశీయుల రాతల్లో దక్షిణాపథం గురించి పెద్దగా లేదు.కాని ప్లీనీ (క్రీ.శ.1వ శ.) రాతల్లో దక్కన్ గురించి స్పష్టంగా తెలుస్తుంది. ఆయన అస్మగి (అస్మక), కళింగ, అందేరయి లేదా ఆంధ్రులు (గోదావరి, కృష్ణా, డెల్టా ప్రాంతంలో ఉన్నవారు), ములింద (పుళింద), ఉబేరయి, సవర, మొదుబయి (ముతిబ)లను పేర్కొన్నాడు". ప్లీని సమకాలికుడు పెరిప్లస్ (గ్రీకు యాత్రికుడు) "దక్షిణాపథం" అనే పదాన్ని తమిళదేశాన్ని మినహాయించి, అక్కడి నుంచి నర్మదానది వరకు గల ప్రాంతం అనే అర్థంలో ఉపయోగించాడు. మసాలియా (మచిలీపట్టణాన్ని)ని వేరే ప్రాంతంగా పేర్కొన్నారు. పైఠాన్న, దీనికి 95 మైళ్ల దక్షిణ తూర్పు దిశలో ఉన్న TER (THAIR) (ఉస్మానాబాద్) ను పేర్కొన్నాడు టాలమీ హైద్రాబాద్ రాష్ట్రంలోని TAGARA (TER) కొల్లాపూర్, ముద్గల్ (?) ÑÖ Ö, MAISOLIA (), 5 (TRILINGON OR TRIGLYPTON) గుర్తించాడు. ఇక్కడ పేర్కొన్న మచిలీపట్నం ఆంధ్రప్రాంతం. త్రిలింగాన్ తెలంగాణ ప్రాంతం. శక్తి సబ్దమ తంత్ర ఆంధ్రదేశాన్ని, తైలింగ దేశాన్ని వేరువేరు ప్రాంతాలుగా గుర్తించింది". ఈ చర్చను బట్టి దక్కన్ లేదా దక్షిణాపథంలో భాగమైన తెలంగాణను తొలిరోజుల్లో ఆంధ్రదేశంగానూ తెలింగదేశంగానూ అశ్మకరాజ్యంగానూ పిలిచేవారని, తెలంగాణ ప్రజల్ని అశ్మకులుగానూ తెలింగలుగానూ పిలిచేవారని తెలుస్తుంది.

**అర్ధపాశ్చ తిలింగాశ్చ మగధాశ్చవృకైఃసహ మధ్యదేశా జనపదాః ప్రాయశో 2మీప్రకీర్తితాః**

అని వాయుపురాణంలో మధ్యదేశంలోని జనపదాలలో ఒకదానిగా తిలింగుల జనపదం చెప్పబడింది. ఆ ప్రాంతం తెలంగాణ ప్రాంతమేనని చెప్పవచ్చు. వ్రాయుపురాణం పేర్కొన్న 'త్రిలింగ' శబ్దాన్ని పరబ్రహ్మశాస్త్రి, రామ చంద్రమూర్తులు ౧జుూ×చీ+ూూ గా పేర్కొన్నారు. కళింగులు నివసించిన ప్రాంతాన్ని కళింగదేశంగా పిలిచినట్టే తెలింగులు (౧జుూ×చీ+ూూ) నివసించిన ప్రాంతాన్ని తెలింగదేశం అని పిలిచారని అంటూ ప్రస్తుత తెలంగాణ తొలి ఆంధ్రదేశం అన్నారు'అంటే వాయుపురాణ కాలం నుంచి ఈ ప్రాంతానికి తిలింగ (తెలింగ) ప్రాంతం అనే వ్యవహారం వుండినట్లు అర్థమవుతుంది. తిలింగ శబ్దానికి తెలంగాణ ప్రాంతానికి ఉన్న సంబంధం గురించి ఈ అధ్యాయంలోనే మరో చోట చర్చించడం జరిగింది. క్రీ.శ. 1510 నాటి ప్రతాపరుద్ర గజపతి వెలిచర్ల శాసనంలోనే 'అనన్య సాధారణ సాహస శ్రీర్ణగ్రాహ పశ్చాత్తెలుంగాణ దుర్గాన్' అన్న భాగంలో 'తెలుంగాణ' పదం ప్రయోగించబడింది". శ్రీకృష్ణదేవరాయలు వేయించిన 2-1-1517నాటి తిరుమల (చిత్తూరు జిల్లా) శాసనంలోనూ, 14-1-1517 నాటి చిన్నకంచి (తమిళనాడు) రెండు శాసనాల్లోనూ తెలుంగాణ శబ్దం కనిపిస్తుంది. కృష్ణదేవరాయలు తీరాంధ్ర తూర్పు, దక్షిణ కోస్తా ప్రాంతాలను జయించినపుడు పూర్వదిగ్విజయ యాత్రలని, ఉత్తరాంధ్ర, ఒరిస్సా ప్రాంతాలను జయించినపుడు కళింగదేశ దిగ్విజయయాత్రలని పేర్కొన్న పై శాసనాలు, తెలంగాణలోని అనంతగిరి, ఉంద్రుగొండ, అర్వపల్లి, ఉర్లుగొండ, రాచకొండ, దేవరకొండ, కందికొండ, కప్పులువాయి, నల్లగొండ (నల్లగొండ జిల్లా), జల్లేపల్లి, కనకగిరి, శంకరగిరి, ఖమ్మంమెట్టు (ఖమ్మం జిల్లా), దుర్గాలను జయించినపుడు 'తెలుంగాణ్యపు దుర్గాలని'




పేర్కొన్నవి దీనిని బట్టి 'తెలంగాణ' అనే పదం 15వ శతాబ్దం నాటికే కృష్ణా తుంగభద్రలకు దక్షిణంగా ఉన్న ప్రస్తుత తెలంగాణను ఉద్దేశించేపదంగా అంతటా విస్తృతంగా చెలామణిలోకి వచ్చినట్టు తెలుస్తుంది. పాకనాటి, ములికినాటి మొదలగు బ్రాహ్మణ శాఖలతో పాటు తెలగాణ్యశాఖ కూడా యించుమించు కాకతీయుల కాలంలో ఏర్పడినట్లు తెలుస్తున్నదని అందువల్ల తెలంగాణ కూడా అప్పట్నుంచే ఉండవచ్చునని భావించవచ్చునని పై వ్యాసంలోనే సురవరం అన్నారు. ఈ చర్చను బట్టి మలిశాతవాహనుల (గౌతమీపుత్రశాతకర్ణి (క్రీ.శ75-110) నుండి) నుండి కాకతీయులవరకు మొత్తం తెలుగు దేశాన్ని సూచించే పదంగా ఉన్న తిలింగపదం కాకతీయుల నుంచి క్రమంగా తెలింగ, తెలుంగణ, తెలుంగాణ గా మారి 'తెలుంగాణ' లోని 'గా' ప్రభావం వలన 'లు' 'ల'గా మారి తెలంగాణా అయి నేటి తెలంగాణాను సూచించే పదంగా బహమనీల నాటికే స్థిరపడిందని చెప్పవచ్చు... సాహిత్య ఆధారాలు డిక్షనరీ కంటే ముందే పుట్టిన ఆధారాలు

# అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమానికి విశేష స్పందన

## ప్రథమ తరగతిలో చేరుతున్న చిన్నారులకు 'విద్యారంభ్' సర్టిఫికెట్ల ప్రదానం

**మేడ్చల్, మే 30(నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ):**

ప్రజా ప్రభుత్వం కార్యక్రమం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నాగారం సెక్టార్ పరిధిలోని నర్సంపల్లిలో "అమ్మ మాట అంగన్‌వాడి బాట" పేరుతో ప్రత్యేక నమోదు కార్యక్రమం (న్యూ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్) నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీ-స్కూల్ విద్యను పూర్తిచేసి ప్రథమ తరగతిలో ప్రవేశిస్తున్న చిన్నారులను అభినందిస్తూ వారికి "విద్యారంభ్" సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభ్యాసానికి అంగన్‌వాడి కేంద్రాలు బలమైన పునాది వేస్తాయని అన్నారు. ప్రాథమిక విద్య ప్రాముఖ్యత, బాలల సమగ్ర అభివృద్ధి, విద్యలో తల్లిదండ్రుల పాత్ర వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రథమ తరగతిలో చేరుతున్న 4 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు విద్యారంభ్ సర్టిఫికెట్లు అందజేసి వారి విద్యా ప్రయాణానికి శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.
అంగన్‌వాడి కేంద్రాల ద్వారా బాలల నమోదు పెంపు, నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్య అందించడం, ప్రతి చిన్నారి విద్యను పొందేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు వివరించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారం, పరిశుభ్రత, మానసిక మరియు శారీరక అభివృద్ధి అంశాలపై అవగాహన, శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లల ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితులను అంగన్‌వాడి కేంద్రాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ, తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో సెక్టార్, ప్రాజెక్టు స్థాయిలో కూడా ఇదే తరహా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, 3 నుంచి 6 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్‌వాడి కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.





# శ్రీరాముల గంగాధర్ ని సన్మానించడం విశ్వ బ్రాహ్మణ జాతికే గర్వకారణం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 30 మే (నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లా గన్నారం మండల కేంద్రానికి చెందిన శ్రీరాముల గంగాధర్ ని సన్మానించడం విశ్వబ్రాహ్మణ జాతికే ఎంతో గర్వకారణమని స్థానిక విశ్వబ్రాహ్మణ నేతలు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఇటీవల తెలంగాణ సహకార టీడీసీసీ బ్యాంకు గోల్డ్ అప్రైజర్ స్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీరాముల గంగాధర్ ని జన్నారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గంగాధర్ కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పదవిని చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో అసోసియేషన్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేయి కండ్ల రవి (జన్నారం మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు)లక్ష్మి నర్సయ్య (కార్యదర్శి)వీరచారి రాగుల సూర్యం విశ్వబ్రాహ్మణ సోదరులందరూ ఈ విజయాన్ని ఒక పండుగలా జరుపుకుంటూ, గంగాధర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. వృత్తి పట్ల అంకితభావం, సమాజం పట్ల బాధ్యత కలిగిన గంగాధర్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడం మనందరికీ గర్వకారణశీ అయ్యిందన్నారు.



# వడదెబ్బతో వృద్ధురాలు మృతి...!

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 30.**

బయ్యారం మండలంలోని జంగ్గుతండా పంచాయతీ పరిధిలో చెవ్వ వీరమ్మ (70) వడదెబ్బతో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజులుగా తీవ్ర ఎండ వేడి ఉక్కపోత తాళలేక వాంతులు,విరోచనాలతో ఇబ్బంది పడుతున్న వెంకటమ్మను శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించె క్రమంలో మార్గమధ్యలోనే మృత్యువాత పడినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

# పెద్ద మంగ్యా తండాలో మానవతా దృక్పథాన్ని చాటిన యువత

## లక్ష మూడు వేలు డొనేషన్ సేకరణ

## హాస్పిటల్ బిల్లు ల కు మరియు నిత్య అవసర సరుకులు అందజేత

**తొర్రూరు మే 30(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూరు మండలం పెద్ద మంగ్యా తండా వాసి జాటోతు నరేష్ అనే 20 ఏండ్ల అబ్బాయికి అతి చిన్న వయసులో పారాలసిస్ వచ్చి హాస్పిటల్లో చేరగా, పేద కుటుంబానికి చెందిన నరేష్ ను ఆ గ్రామ యువత అందరూ కలిసి పది రోజులు శ్రమించి డొనేషన్ గా లక్ష యాభై వేల రూపాయలు సేకరించారు.80వేలు హాస్పటల్ బిల్లు కట్టారు, 150 కేజీల బియ్యం మరియు ఇంట్లో నిత్య అవసర సరుకులను అందించి ఆ కుటుంబానికి ఆర్థికంగా చేయూతనుఇచ్చిమానవతను చాటుకున్నారు, డొనేషన్ ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలుతెలియజేశారు, భవిషత్ లో పెద్ద మంగ్యా తండాలో ఎవరికైన సమస్య వచ్చిన ముందు ఉంటామని ఆ గ్రామ యువత తెలిపారు, ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, గ్రామ యువత పాల్గొన్నారు.



# పౌరుల హక్కుల అవగాహన పై సదస్సు

## - కిష్టాపురం మాటేడు గ్రామపంచాయతీలలో

## - సదస్సులో పాల్గొన్న తహసిల్దార్ జి .శ్రీనివాస్

**తొర్రూర్ మే 30 (నేషనలిస్ట్ వాయిస్)**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం కృష్ణాపురం మాటేడు,గ్రామపంచాయతీలలో తహసిల్దార్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామాలలోని పౌరుల కు ప్రభుత్వం కల్పించిన హక్కులపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించినారు.ఇట్టి కార్యక్రమంలో తొర్రూర్ ఎస్సై మహేందర్ రెడ్డి, ఎంపీడీవో డిప్యూటీ తహసిల్దార్ గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656